/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
శుక్రవారం
10-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 282
పేజీలు : 8

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


అశ్వయుజ మాసం, శుక్రవారం, తిథి. ద్వాదశి మ.12.35 వరకు, నక్షత్రం: హస్త, ఉ:12.08 వరకు, వర్జ్యం: ఉ.08.41-10.23 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.37-09.22 వరకు, రాహుకాలం: మ.10.35-11.59 వరకు



## కాంగ్రెస్ వస్తే విధ్వంసమే..

కాంగ్రెస్ ఎంపీని చీకట్లోకి నెట్టేసింది

ఇప్పుడు సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ సమయం ఆసన్నమైంది

ఎంపీలో ప్రధాని విమర్శలు..

**భోపాల్, నవంబర్ 9 :** మధ్యప్రదేశ్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ తేదీ దగ్గర పడుతుండటంతో బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తాజాగా మధ్యప్రదేశ్ సత్నాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని నరేంద్రమోడీ మరోసారి కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తూ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ వస్తే దానితో పాటు విధ్వంసాన్ని తెస్తుందని అన్నారు. మధ్యప్రదేశ్ అభివృద్ధికి కాంగ్రెస్‌కి రోడ్‌మ్యాప్ లేదని, మోడీ హామీలపై ప్రజలకు విశ్వాసం ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర యువతకు కాంగ్రెస్‌లో భవిష్యత్ ..మిగతా 2లో

## పొంగులేటి ఇంట్లో ఐటి సోదాలు

ఏకకాలంలో ఐదు చోట్ల తనిఖీలు

పొంగులేటి ఇంటి వద్ద ఉద్రిక్తత

అభిమానుల, కాంగ్రెస్ కార్యకర్తల ఆందోళన

ఇసికి ఫిర్యాదు చేసిన పొంగులేటి



**ఖమ్మం, నవంబర్ 9 (మనం బ్యూరో):** మాజీ ఎంపీ, కాంగ్రెస్ పాలేరు అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇళ్లలో, కార్యాలయాల్లో గురువారం తెల్లవారుజామున నుండి ఐటీ దాడులు జరిగాయి. ఖమ్మంలోనూ, కల్లూరు మండలం నారాయణపురంలో, హైదరాబాద్‌లో ఏకకాలంలో అధికారులు దాడులు చేపట్టారు. గురువారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఐటి అధికారులు మొత్తం 8 వాహనాల్లో వచ్చారు. పొంగులేటి కుటుంబ సభ్యులు, అనుచరుల నుండి సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

**కార్యకర్తల ఆందోళన**

పాలేరు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా గురువారం పొంగులేటి నామినేషన్ వేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో పొంగులేటి ..మిగతా 2లో

## సిద్దిపేట నా కుటుంబం

ఐదేళ్లు రోజుకు 18 గంటలు మీ కోసమే

ముచ్చటగా మూడోసారి ప్రభుత్వం మనదే

సెన్సేషన్ కోసం కేసీఆర్‌పై మాటలు

తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తుంది

ప్రజాస్వామ్య పరిరక్షకులు సిద్దిపేట ప్రజలు

విపక్షాలకు ఓటేస్తే పదేళ్లు వెనక్కి

రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు




**సిద్దిపేట, నవంబర్ 9 (మనం ప్రతినిధి):** ఒక వైపు ప్రభుత్వ బాధ్యతలు, మరో వైపు పార్టీ కార్యకలాపాల్లో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ సిద్దిపేటను ఎప్పుడూ మరువలే. సిద్దిపేట ప్రజలు నా కుటుంబ సభ్యులు. ఇక్కడి ప్రజలతో నాకున్నది ఆత్మీయ అనుబంధమంటూ రాష్ట్ర వైద్యారోగ్య శాఖమంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ అభ్యర్థి తన్నీరు హరీష్‌రావు ..మిగతా 2లో



## నేతలపై క్రిమినల్ కేసులను విచారించాలి

హైకోర్టులకు సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ, నవంబర్ 9 :** దేశంలో చట్ట సభల్లో సభ్యులపై ఉన్న క్రిమినల్ కేసుల విచారణ విషయంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులను తొందరగా పరిష్కరించే బాధ్యతను హైకోర్టులకు అప్పగిస్తూ ధర్మాసనం ఉత్వర్వులు ఇచ్చింది. దీని కోసం ప్రత్యేక ..మిగతా 2లో



# మళ్లీ ఏర్పడేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

ధరణిని వద్దనోటోళ్లను.. కరెంట్ తీసేటోళ్లను ఓడించాలి

తెలంగాణను ఆగం చేసేందుకు వచ్చే వాళ్లతో జాగ్రత్త

– సీఎం కేసీఆర్

బీఆర్ఎస్ పుట్టిందే ప్రజల అవసరాలు తీర్చడానికి

ఏడాదిలో కామారెడ్డి, ఎల్లారెడ్డికి కాళేశ్వరం జలాలు తీసుకువస్తా..

కామారెడ్డి ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

**కామారెడ్డి, నవంబర్ 9 (మనం న్యూస్):**

ఎవరెన్ని వేషాలు వేసినా.. రాష్ట్రంలో మళ్లీ ఏర్పడేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలోగా కామారెడ్డి, ఎల్లారెడ్డి ప్రాంతాలకు కాళేశ్వరం జలాలను తీసుకువస్తానని హామీనిచ్చారు. గురువారం కామారెడ్డిలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజాశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ ఉద్యమ సమయంలో బ్రిగేడియర్ సభ కోసం కామారెడ్డి వచ్చి పని చేశానని, తెలంగాణ ఉద్యమ సమయంలో మొదట తీర్మానం చేసింది కామారెడ్డి బార్ అసోసియేషన్‌యేనని గుర్తు చేశారు. ఇక్కడ పురుసుపోసుకున్న ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామన్నారు. కెసిఆర్ వస్తే ఒక్కడే రాదని, అతని వెంట చాలా వస్తాయన్నారు. కామారెడ్డి ప్రాంతానికి పరిశ్రమలు, ఎడ్యుకేషన్ హబ్‌లు వస్తాయని, కామారెడ్డిని అద్భుతంగా తీర్చి దిద్దే భాధ్యత తనదన్నారు. భారత దేశంలో స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల అవుతున్నా రాజకీయ పరిణితి రాలేదని కెసిఆర్ వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసే అభ్యర్థిని, అభ్యర్థి గుణగణాలను చూసి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విచక్షణా ..మిగతా 2లో



### కేసీఆర్‌కు 17 కోట్ల అప్పు

కేసీఆర్ ఆస్తుల కంటే.. అప్పులే ఎక్కువ.. 2

నామినేషన్ అఫిడవిట్‌లో కీలక విషయాలు



## నాలుగోసారీ నన్ను ఆశీర్వదించండి

జలగం వెంగళరావుకు వచ్చిన అవకాశం

మీ బిడ్డగా నాకు రాబోతోంది

ఖమ్మం జిల్లా సమగ్రాభివృద్ధికి పాటుపడతా

నెల రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతున్నది

బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని దంచడానికి, దించడానికి ప్రజలు రెడీ

సిఎల్పి నేత, కాంగ్రెస్ మధిర అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క

మధిరలో నామినేషన్ దాఖలు

జన సునామిగా తలపించిన నామినేషన్ ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న మహారాష్ట్ర మాజీ మంత్రి అవినాష్ వజ్హార్

**మధిర, నవంబర్ 9 (మనం న్యూస్):** ఖమ్మం బిడ్డ జలగం వెంగళరావు ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఉన్న సమయంలో ఖమ్మం జిల్లాకు బిపిఎల్, స్పాంజ్ ఐరన్ కంపెనీ, హెవీ వాటర్ ప్లాంట్, ఆనేక పరిశ్రమలు వచ్చాయి. మళ్లీ ఆలాంటి అవకాశం ఖమ్మం జిల్లాకు రాబోతోంది. మధిర బిడ్డగా నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే అలాంటి అభివృద్ధిని జిల్లాకు తీసుకొస్తానని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పేర్కొన్నారు. గురువారం ..మిగతా 2లో


2

50 నుంచి 65 శాతానికి

### రిజర్వేషన్లు

బిల్లును ఆమోదించిన అసెంబ్లీ



### మోసపోతే గోసపడుతారు

కేసీఆర్‌కు దుబ్బాక అంటే ఎంతో ప్రేమ

ప్రభాకరన్నకు మనమంతా అండగా ఉండాలి

బీజేపి, కాంగ్రెస్‌లతో ఒరిగేదేమీ లేదు

ఈనెల 26న దుబ్బాకకు కేసీఆర్

నామినేషన్ వేసిన దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి

హాజరైన మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ అభ్యర్థి హరీష్‌రావు

వివరాలు.. 3లో

## తెలంగాణలో కాంగ్రెస్ సునామి..

అధికారంలోకి రాగానే 6గ్యారంటీ పథకాలు అమలు

హుజూర్‌నగర్‌లో భారీ మెజార్టీతో గెలుస్తా

ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హుజూర్‌నగర్, నవంబర్ 9 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ 70 స్థానాలకు పై చిలుకు గెలిచి సునామి సృష్టించి అధికారంలోకి వస్తుందని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. నవంబర్ 30న తెలంగాణలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని, కాంగ్రెస్ గెలుపుని రాహుల్‌గాంధీకి కానుకగా ఇస్తామన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 50వేలపైగా మెజార్టీతో గెలుస్తానమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ, రాహుల్‌గాంధీల నాయకత్వంలో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా 6 గ్యారెంటి స్కీంలు అధికారంలో వచ్చిన మొదటి ..మిగతా 2లో

## యశస్విని రెడ్డి గెలుపు ఖాయం



భారీ జనంతో యశస్విని రెడ్డి నామినేషన్

రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇస్తే నామినేషన్లు ఉపసంహరించుకుంటాం

ఉచిత కరెంటు ఇవ్వకుంటే కేసిఆర్ ముక్కు నేలకు రాయాలి

నమ్మకద్రోహి ఎర్రబెల్లి దయాకర్ రావు

పాలకుర్తి హిరంగ సభలో పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

**పాలకుర్తి, నవంబర్ 9 (మనం న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇస్తే తాము ఎన్నికల్లో నామినేషన్లు ఉపసంహరించుకుంటామని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు గురువారం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి నామినేషన్ వేశారు. అనంతరం జరిగిన విజయభేరి సభకు పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణలో కుటుంబ పాలన, దొరల పాలన కొనసాగుతుందని సీఎం కేసీఆర్ అబద్ధాలతో రాష్ట్రాన్ని ప్రజలను మోసం చేస్తున్నాడని ఆయన అన్నారు. రైతులకు 24 గంటలకు ఉచిత కరెంటు ఇవ్వకుంటే సీఎం కేసీఆర్ వరంగల్‌లోని జయశంకర్ విగ్రహం వద్ద ముక్కు నేలకు రాయాలన్నారు. పీడిత తాడిత దొరల అరాచకాలపై పోరాటం చేసిన పాలకుర్తిపౌరుషం వచ్చే ఎన్నికల్లో దయాకర్‌రావు ఓడించేందుకు చూపించాలని చాకలి ఐలమ్మ స్ఫూర్తితో దొరల గడీలను బద్దలు కొట్టేందుకు సిద్ధం కావాలన్నారు.

**ఈసారి ఎన్నికల్లో దొరల గడీలను పూడ్చివేద్దాం..**

అమెరికాలో రక్తాన్ని చెమటగా మార్చి పైసా పైసా పోగుచేసి పాలకుర్తి ప్రజల అభ్యున్నతి కోసం ఝాన్సీ రెడ్డి యశస్విని రెడ్డి కృషి ..మిగతా 2లో




### గంగులా కాచుకో..

ఈ ఎన్నికలతో నీ పతనం ఖాయం

మంత్రి అండదండలతోనే కరీంనగర్‌లో మాఫియా రాజ్యం

గంగుల స్వప్రయోజనం కోసమే తీగల వంతెన

నిరంకుశత్వం.. ప్రజాస్వామ్యానికి మధ్యనే ఈ ఎన్నికలు

కరీంనగర్‌లో ఎగిరేది కాంగ్రెస్ పతాకమే..

కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్

**కరీంనగర్, నవంబర్ 9 (మనం బ్యూరో):** 'గంగులా.. కాచుకో.. నీ నిజరూపం బయటపడింది.. నీ అసలు స్వరూపం ప్రజలందరూ తెలుసుకున్నారు.. కరీంనగర్‌లో ల్యాండ్, స్యాండ్, గుట్కా మాఫియాలు రాజ్యమేలుతోంది నీ కనుసన్నల్లోనన్న విషయం బహిరంగ రహస్యమే.. నీ నిరంకుశ పాలనకు ఈ ఎన్నికలతో పతనం ఖాయం.. నీ అక్రమాలను ప్రశ్నించిన వారిని అణగదొక్కుతూ, కేసులు నమోదు చేయిస్తూ నిరంకుశంగా వ్యవహరిస్తోన్న నీతో అమీతుమీ తేల్చుకునేందుకే నేను రంగంలోకి దిగాను.. నిరంకుశత్వానికి ప్రజాస్వామ్యానికి మధ్య జరుగుతోన్న ఈ పోరులో ..మిగతా 2లో

### మంచిమాట

అడ్డంకులకు కృంగిపోయేవారికి ఎప్పుడూ అపజయమే వరిస్తుంది. విజయం లభించాలంటే వాటినే అనుభవాలుగా మార్చాలి.

శుభోదయం



## కర్ణాటకలో కాంగ్రెస్ వచ్చింది కరెంటు పోయింది

జనంలో ఉండే నాయకుడు కావాలా

జైల్లో ఉండే నాయకుడు కావాలా?

కోడంగల్ ప్రజలు అమ్ముడు పోయేవారు కాదు

రెండేళ్లలో లక్షాఇరవై ఐదు వేల ఎకరాలకు సాగునీరు అందిస్తాం

కోడంగల్‌ను రెవెన్యూ డివిజన్‌గా మారుస్తాం : మంత్రి కేటీఆర్

కోడంగల్‌లో దొంగలు-దొరలు ఒక్కటయ్యారు : పట్నంనరేందర్ రెడ్డి

వివరాలు.. 5లో

## కాంగ్రెస్ వస్తే విధ్వంసమే..

(మొదటిపేజీ తరువాయి)

లేదని, మోడీ ఇచ్చిన హామీలపై రాష్ట్రానికి నమ్మకం ఉందని ప్రధాని మోడీ అన్నారు. రాష్ట్రంలోని ప్రజలను బీజేపీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తూ.. మీ ఒక్క ఓటు ఢిల్లీలో మోడీకి బలాన్ని ఇస్తుంది, మీ ఒక్క ఓటు అవినీతి కాంగ్రెస్‌కి మధ్యప్రదేశ్ నుంచి తరిమికొడుతుందని అని ఆయన అన్నారు. కాంగ్రెస్‌కి ఓటేస్తే ఉచిత రేషన్, ఉచిత వైద్యం ఆగిపోతాయని అన్నారు. గతంలో కేంద్రంలోని కాంగ్రెస్ మధ్యప్రదేవ్ బీజేపీ ప్రభుత్వానికి పనిచేయడానికి అడ్డంకులు సృష్టించింది, కాంగ్రెస్ ఎంపీని చీకట్లోకి నెట్టేసింది, ఇప్పుడు సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ సమయం ఆసన్నమైంది. దళితులు, వెనుకబడిన వారు, గిరిజనులు, పేదలు, ప్రతీ ఒక్కరూ తమ హక్కులను పొందుతారు అని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 2జీ, బొగ్గు కుంభకోణం, కామన్‌వెల్త్ స్కామ్ జరిగిన విషయాన్ని ప్రధాని ప్రస్తావించారు. బీజేపీ ఈ స్కాములను ఆపింది. 10 ఏళ్లలో 10 లక్షలను పేదల ఖాతాలకు పంపింది. ఉచిత రేషన్ పథకాన్ని తాము మరో 5 ఏళ్లు పొడగించామన్నారు. నవంబర్ 17న రాష్ట్రంలోని 230 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఓటింగ్ జరగనుంది.

## నేతలపై క్రిమినల్ కేసులను విచారించాలి

(మొదటిపేజీ తరువాయి)

బెంచ్‌లు ఏర్పాటు చేసు కోవాలని తెలిపింది. మరో 6 నెలల్లో లోక్‌సభ ఎన్నికల వస్తుండటంతో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు చర్చనీయాంశంగా మారాయి. సీజేఐ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం నేతలపై దాఖలైన కేసుల విచారణకు మార్గదర్శకాలను జారీ చేసింది. ప్రజా ప్రతినిధులపై దాఖలైన క్రిమినల్ కేసులను త్వరిత గతిన విచారించాలని హైకోర్టులకు తెలిపారు. తీవ్రమైన నేరం విషయంలో ట్రయల్ కోర్టు విచారణను వాయిదా వేయకూడదని సుప్రీం ధర్మాసనం సూచించింది. కేసుల సత్వర పరిష్కారానికి వెబ్‌సైట్‌ను రెడీ చేయాలని చెప్పుకొచ్చింది. దోషిగా తేలిన ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలపై ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధంపై ఇంకా విచారణ జరుతామని వెల్లడించారు. అవసరమైతే సుమోటో కేసులు నమోదు చేసి ప్రత్యేక బెంచ్లతో త్వరిత గతిన విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టు తెలిపింది. దీని కోసం అన్ని హైకోర్టులకు ముఖ్యంగా కేసు నడిచే ట్రయల్ కోర్టులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వడం కష్టమని సీజేఐ సూచించారు.

## మళ్లీ ఏర్పడేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

(మొదటిపేజీ తరువాయి)

జ్ఞానంతో ఓటు వేసినప్పుడే ప్రజలు గెలవడం ప్రారంభమవుతుందన్నారు. బిఆర్ఎస్ పుట్టిందే ప్రజల అవసరాలు తీర్చడానికని, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. దళితులు తరతరాల నుండి అణచివేయబడుతున్నారని, జవహర్ లాల్ సమయంలో దళిత బంధు లాంటి పథకాలు పెట్టి ఉంటే దళితుల పరిస్థితి వేరేలా ఉండేదన్నారు. దేశంలో 16 రాష్ట్రాల్లో బీడీ కార్మికులు ఉంటే వారికి పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణాయేనని తెలిపారు. 2014 తర్వాత కార్డు వచ్చిన బీడీ కార్మికులకు కూడా పెన్షన్ ఇస్తామని ప్రకటించారు. మైన రాష్ట్రంలో రైతుల బోర్లకు మీటర్లు బిగించలేదనె నెపంతో మోడీ సర్కార్ 25వేల కోట్ల రూపాయలు మనకు అందించలేదన్నారు. మన రాష్ట్రానికి ఒక్క నవోదయ, మెడికల్ కళాశాల ఇవ్వని బిజెపికి ఎందుకు ఓటు వేయాలని కెసిఆర్ ప్రశ్నించారు. 50లక్షల నగదుతో పట్టుబడ్డ రేవంత్ రెడ్డి నాపై పోటీ చేస్తాడట, అతనికి బుద్ధి చెప్పే అవకాశం కామారెడ్డి ప్రాంత ప్రజలపై ఉందని వ్యాఖ్యానించారు. గంప గోవర్ధన్ రాజకీయ భవిష్యత్తుకు నాది బాధ్యత, రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున నిలబెడుతానని పేర్కొన్నారు.

## కేసీఆర్‌కు 17 కోట్ల అప్పు

గజ్వేల్/కామారెడ్డి, నవంబర్ 9 (మనం న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు గురువారం అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్లో తన ఆస్తులు, అప్పులను ప్రకటించారు. గజ్వేల్, కామారెడ్డి నియోజకవర్గాల్లో కేసీఆర్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. చరాస్తులలో నగదు, డిపాజిట్లు, పెట్టుబడులు, రూ.25.61 కోట్ల విలువైన బంగారం, వజ్రాలు, హెచ్యూఎఫ్లో రూ.9.81 కోట్లతో కలిపి మొత్తం రూ.35.42 కోట్లకు చేరుకుంది. స్థిరాస్తుల్లో బంజారాహిల్స్‌లోని ఆయన నివాసం, కరీంనగర్‌లోని ఫాంహౌస్, రూ. 8.50కోట్ల విలువైన భూములు, హెచ్యూఎఫ్లో రూ.15 కోట్లతో కలిపి మొత్తం రూ.23.50 కోట్లకు చేరుకుంది. ఇన్‌ఫ్రా ఫ్యామిలీ లోన్లు, రాజేశ్వర హేచరీస్, జి.వివేకానందకు చెల్లించాల్సిన రూ. 17.27 కోట్ల రుణాలు ఆయన అప్పుల్లో ఉన్నాయి. కేసీఆర్‌కు వ్యవసాయ భూమి లేదని, ఆయన భార్య శోభ పేరు మీద ఎలాంటి ఆస్తి లేదని అఫిడవిట్లో పేర్కొన్నారు. తమకు ఉన్న భూమిని కుటుంబ ఆస్తిగా చూపించారు. కుటుంబానికి 62 ఎకరాలు ఉండగా, ఇందులో 53.30 ఎకరాలు సాగుభూమి కాగా, 9 ఎకరాలకు పైగా వ్యవసాయేతర భూమి ఉన్నట్లు తెలిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఆయన ఆదాయం రూ.1.60 కోట్లు, ఆయన సిద్ధిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్యాచిలర్ ఆఫ్ ఆరట్స్ డిగ్రీని కలిగి ఉన్నాడు.

## తెలంగాణలో కాంగ్రెస్ సునామి..

(మొదటిపేజీ తరువాయి)

నెలలోనే అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెక్కర వీరారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, సాముల శివారెడ్డి, యరగాని నాగన్న, ఎండి. నిజాముద్దీన్, దొంగరి వెంకటేశ్వర్లు, గల్లా వెంకటేశ్వర్లు, ఎస్‌కే. సైదా, కౌన్సిలర్లు కస్తాల శ్రావన్‌కుమార్, కోతి సంపత్‌రెడ్డి, వేముల వరలక్ష్మినాగరాజు, వెలిదండ సరితవీరారెడ్డి, కారెంగుల విజయవెంకటేశ్వర్లు, అమరబోయిన సతీష్, వీర్లపాటి గాయత్రిభాస్కర్, యడ్ల విజయ్, కడియాల రామకృష్ణ, కోలపూడి యోహాన్, కుక్కడపు మహేష్, ఎస్‌కే.ముస్తఫ తదితరులు పాల్గొన్నారు.



# నాలుగోసారీ నన్ను ఆశీర్వదించండి

(మొదటిపేజీ తరువాయి)

భట్టి విక్రమార్క తహాశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. తొలుత ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి వేలాది మందితో మధిర పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మహారాష్ట్ర మాజీ మంత్రి ఎన్నికల పరిశీలకులు అవినాష్ వజ్వార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రజలను కార్యకర్తలనుద్దేశించి భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఆనాడు ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జలగం వెంగళరావు ఉన్న సమయంలో నాగార్జునసాగర్ నీళ్లు ఖమ్మం జిల్లాకు రావడానికి సాధ్యమైందన్నారు. నేడు చదువుకున్న యువతకు ఉపాధి కల్పించడానికి పరిశ్రమలు, విద్యాసంస్థలు, వ్యవసాయ పరిశ్రమలు తీసుకురావాలంటే మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించాలని కోరారు. మీ బిడ్డగా విజ్ఞప్తి చేస్తున్న.. అనేక ప్రాజెక్టులు, పరిశ్రమలతో ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకురావాలన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న పది అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని, అందుకోసం కాంగ్రెస్ కార్యకర్తలు కంకణబద్ధులై పని చేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన జలగం వెంగళరావుకు మాత్రమే సీఎల్పీ నేతగా పనిచేసే అవకాశం ఆనాడు దొరికిందని, ఆ తరువాత మధిర ఓటర్ల ఆశీస్సులతో ఆ అదృష్టం తనకు కలిగిందన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించినందునే మధిర ప్రజలు ఇప్పుడు ఐదు వేళ్ళతో అన్నం తింటున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. పీజీలు, డిగ్రీలు ఉన్నత చదువులు చదివిన యువకులు కొలువులు రాకపోవడంతో రోజువారీ కూలీలుగా పని చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కారణమని మండిపడ్డారు. ప్రజల సంపద ప్రజలకు చెందకుండా అడ్డుపడిన దోపిడీ దారుడు, పెద్ద దుర్మార్గుడైన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఇంటికి పంపిస్తేనే తెలంగాణకు భవిష్యత్తు ఉంటుందన్నారు. నెల రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తుందన్నారు. రైతులకు రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని, ఉన్నత చదువులు చదివుతున్న విద్యార్థినులకు బ్యాటరీ స్కూటీలు ఉచితంగా పంపిణీ చేస్తామని చెప్పారు. పదేళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంపదను దోపిడీ చేసినందువల్లే తెలంగాణ అభివృద్ధి జరగలేదన్నారు. పరిపాలనలో అపారమైన అనుభవం ఉన్నటువంటి నాయకుడిగా చెబుతున్నాను. ఆర్థిక దోపిడిని అరికడితే ఆరు గ్యారెంటీలను అమలు చేయడం పెద్ద కష్టమేమీ కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దోపిడీ ఉండదు. అవినీతి రహిత పరిపాలన అందిస్తామని ఎలాంటి నిధులు కొరత లేకుండా ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని వివరించారు.ప్రపంచ ప్రజలు వచ్చి చూడాలని గొప్పలు చెప్పిన కాలేశ్వరం ప్రాజెక్టు పట్టుమని పది రోజులకే కృంగిపోయిందని, జాతీయ సేఫ్టీ డ్యాం అధికారులు ఇప్పుడు ఆ ప్రాజెక్టును పునరుద్ధరించాలని నివేదిక ఇచ్చారని చెప్పారు. నాగార్జునసాగర్, శ్రీశైలం, ఎస్సారెస్పీ లాంటి భారీ నీటిపారుదల ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కడితే ఇప్పటికి చెక్కుచెదరలేదని, కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధి, అవినీతి రహిత పాలనకు ఇవి నిదర్శనమని పేర్కొన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు పట్టుమని పది రోజులకే కృంగిపోవడం వెనుక బిఆర్ఎస్ పాలకుల అవినీతి కారణమని దుయ్యబట్టారు. మాయమాటలు చెప్పి 10 ఏండ్లుగా మోసం చేసిన బిఆర్ఎస్ పాలన ఇక చెల్లదని రాష్ట్రంలో ప్రజల తిరుగుబాటు మొదలైందని, ఇక బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని దంచుదాం- దించుదామని ప్రజలు సిద్ధమయ్యారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు గజ్వేల్‌లో ప్రజల నుంచి సెగ తాకడంతో కామారెడ్డికి పారిపోయాడని, ప్రజల సెగ తట్టుకోలేక ఆ పెద్దాయన పారిపోతేనే అతి గతి లేదని మధిరలో ఈయన ఎంత? అంటూ బిఆర్ఎస్ అభ్యర్థిపై పరోక్ష విమర్శలు చేశారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ద్వారా తాను రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాలను కదిలించి రాష్ట్ర సంపద దోపిడి చేస్తున్న బిఆర్ఎస్ పాలకులపై అలుపెరుగని పోరాటం చేశానని వివరించారు. వందమంది కౌరవులు ఉన్నట్టుగా శాసనసభలో బిఆర్ఎస్ పాలకులు ఒకవైపు ఉంటే.. ఐదుగురు శాసనసభ్యులను వెంటపెట్టుకొని పాండవుల వలె అంతిమ విజయం మాదే అని గొంతు ఎత్తి మాట్లాడటానికి అంత ధైర్యం ఇచ్చింది మధిర ఓటర్లు అని అన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు ఉన్నది ఆపద్ధరమ్మ ప్రభుత్వమేనని, బిఆర్ఎస్ పాలకులకు ఎలాంటి అధికారాలు లేవన్నారు. రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ ఆగడాలకు ఇక భయపడాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు .పోలీసులు, అధికార యంత్రాంగం బిఆర్ఎస్‌కు తాబేదారులుగా పనిచేస్తామని అంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. బిఆర్ఎస్‌కి తాబేదారులుగా పనిచేసే అధికారుల లెక్కలు అధికారంలోకి వచ్చాక లెక్కతీస్తామన్నారు. నెల రోజుల్లో ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మధిర నియోజకవర్గం దశా దిశా నిర్దేశం చేసే విధంగా ఉండేందుకు ప్రజలు నాలుగో సారి నాకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేసే క్రమంలో మధిర బిడ్డగా ఎక్కడ తలదించలేదని. తల ఎత్తుకునే విధంగానే పనిచేశానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# యశస్విని రెడ్డి గెలుపు ఖాయం

(మొదటిపేజీ తరువాయి)

చేస్తుంటే, ఇక్కడ సంపాదించిన వేల కోట్ల అక్రమ సంపాదనను మంత్రి దయాకర్ రావు అమెరికాలో దాచిపెడుతున్నారని ఆరోపించారు. 40 ఏళ్ల దయాకర్ రావు రాజకీయంలో అక్రమ సంపాదనలే తప్ప ఈ ప్రాంత అభివద్ధికి చేసిందేమీ లేదు కల్వకుంట్ల కేసిఆర్, దయాకర్ రావు దొరల పానాలలో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి. వచ్చిందని అన్నారు. చెన్నూరు రిజర్వాయర్ కోసం రూ 360 కోట్ల బడ్జెట్ కేటాయిస్తే, దయాకర్ రావు రూ.7 వందల కోట్లకు పెంచి, రూ.200 కోట్లు దోచుకున్నాడన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఓటు ద్వారా నిరూపించుకోవాలి. దయాకర్ రావుకు 150 ఎకరాలు ఎక్కడినుంచి వచ్చాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రైతులకు ఉచిత కరెంటు రుణమాఫీ 1200 కోట్ల బకాయిలను చెల్లించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని ఆయన స్పష్టం చేశారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని ఆరోగ్యారంటీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు ఎర్రబెల్లి దయాకర్ రావు నమ్మకద్రోహి అని తనను జైలుకు పంపించాడని ఆయన అన్నారు. తెలంగాణలో టిడిపిని దెబ్బతీసే కుట్ర చేశాడని అన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా మీ కోసం అండగా నేనుంటానని ఏ కష్టం వచ్చినా ఆదుకుంటానని ఆయన స్పష్టం చేశారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కేసులను ఎత్తివేస్తామని ఆయన చెప్పారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి మాట్లాడుతూ తాము మా అత్త గత 30 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్టు ఆమె చెప్పారు. తాను రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవ చేద్దామనుకుంటే కొంతమంది కుట్ర చేసి ఆమెకు పౌరసత్వం రాకుండా చూశారని అన్నారు. ప్రాంత ప్రజల కోసం



కార్యకర్తల కోసం తనను ఎమ్మెల్యేగా నిలబెట్టారని ఆమె చెప్పారు. తనుగా ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు అండగా ఉంటూ సేవ చేస్తానని ఆమె అన్నారు తనకు ఎమ్మెల్యేగా వచ్చే జీతం ప్రజల కోసమే ఖర్చు పెడతానని ఆమె చెప్పారు. అనంతరం రేవంత్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ బిజెపి పార్టీ నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, మాజీ ఎంపీ సిరిసిల్ల, రాజయ్య, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి, నాయకులు ఎర్రబెల్లి స్వర్ణ, బండ్రు శోభారాణి, ఎన్నికల పరిశీలకుడు వెన్నం శ్రీకాంత్ రెడ్డి, సిపిఐ నాయకులు విశ్వేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, హమ్యా నాయక్ మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, కష్ణమూర్తి, సురేష్, సంతోష్, ప్రభాకర్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సిద్దిపేట నా కుటుంబం

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. రేపైతే ఎన్నికలు ఉంటే ఎలా పని చేస్తారో నేను ఐదేళ్ల పాటు రోజుకు 18 గంటలు కష్టపడుతున్నా, ప్రజా సంక్షేమం కోసం కోసం పని చేస్తున్న విషయం మీకు తెలియంది కాదన్నారు. కేసీఆర్ ఆశీస్సులతో నిర్ణయం కోసం మీముందు నిలబడ్డ ప్రతీసారి అద్భుత విజయం అందించారు. ఏడోసారి అభివృద్ధి పరీక్ష రాసి మీ మార్కుల కోసం నిలబడ్డా.. భగవంతుని ఆశీస్సులు, ప్రజల దీవెనలతో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమనే నమ్మకం ఉంది. సిద్దిపేట బిఆర్ఎస్ అభ్యర్థిగా స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి గురువారం హరీష్‌రావు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మీరంతా గర్వించే విధంగా కోరిన పనులే కాదు, ఎక్కడ ఏ అభివృద్ధి ఉన్నా సిద్దిపేటలో ఉండాలని ప్రయత్నం చేశా. ఒకనాడు ఆత్మహత్యలు, ఆకలి కేకలతో విలవిలలాడిన తెలంగాణ నేడు రెండు పంటలతో సుభిక్షంగా వర్థిల్లుతోంది. ప్రైవేటు రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులను తీసుకువచ్చి పరిశ్రమలను నెలకొల్పి 24 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. ఐటి రంగంలో ఆరు లక్షలు, ప్రభుత్వ రంగంలో 1.80 లక్షలు భర్తీ చేశామన్నారు. తెలంగాణ తెచ్చిన తండ్రిలాంటి నాయకుడు కేసీఆర్‌పై కొంతమంది ఇష్టం వచ్చినట్లు సెన్సేషన్ కోసం, సోషల్ మీడియా బ్రేకింగ్‌ల కోసం మాట్లాడుతున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. తెలంగాణ కోరుకుంటుంది బూతు మాట్లాడే నాయకులను కాదు, భవిష్యత్తు తీర్చిదిద్దే నాయకులను అన్నారు. పసిపాప తల్లి చేతుల్లో ఎంత భద్రంగా ఉంటుందో, కేసీఆర్ చేతుల్లో రాష్ట్రం సుభిక్షమన్నారు. విపక్షాల మాటలు నమ్మితే మళ్లీ మొదటికే మోసం వస్తుందని, పదేళ్ల వెనక్కి వెళ్తామన్నారు. 24 గంటలు కరెంటు ఇస్తున్న చోటుకొచ్చి ఐదు గంటల కరెంటు ఇస్తామన్న కాంగ్రెస్‌కు ఓటు ఎలా వేస్తామన్నారు. సిద్దిపేట ప్రజలు ప్రజాస్వామ్య పరిరక్షకులు, అభివృద్ధికాముకులు... సిద్దిపేటలో మీ కోసం పని చేసిన... మంచి మనసుతో ఆశీర్వదించండి అని కోరారు.

**సర్వమత ప్రార్థనలు**

బిఆర్ఎస్ అభ్యర్థిగా ఏడోసారి నామినేషన్ దాఖలు చేసిన హరీష్‌రావు అంతకుముందు సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. మోహిన్‌పురలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మొదటగా పూజలు చేసి అనంతరం ఇక్బాల్ మినార్ వద్ద ఉన్న ఈద్గాలో, అక్కడి నుండి సిఎస్ఐ చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు.

**భారీగా హాజరైన నాయకగణం**

హరీష్‌రావు నామినేషన్ దాఖలుకు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఔర్ ఏక్ దక్కా దేడ్ లాఖ్ పక్కా అంటూ పెద్ద ఎత్తున నినదిస్తూ ముందస్తు శుభాకాంక్షలంటూ హరీష్‌రావును అభిమానంతో ముంచెత్తారు. హరీష్‌రావు సైతం ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ మీ ముందు మరోసారి ఉన్నా.. దీవించండి అంటూ ముందుకు వెళ్లారు.

## దేశమంతా గులాబీ హవా నడుస్తోంది

**అప్పుడే విజయోత్సవ సభల్లా ఉంది**

**షకీల్ నామినేషన్ ర్యాలీలో ఎమ్మెల్సీ కవిత**

బోధన్, నవంబర్ 9 (మనం న్యూస్): దేశమంతా గులాబీ హవా నడుస్తున్నదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలో గురువారం బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ సందర్భంగా బోధన్ పట్టణంలో తీసిన ర్యాలీలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. షకీల్‌ను మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రస్తుతం దేశమంతటా గులాబీ హవా నడుస్తున్నదని, రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీదే విజయమని అన్నారు. షకీల్ నామినేషన్ ర్యాలీని చూస్తుంటే విజయోత్సవ ర్యాలీలా అనిపిస్తున్నదని ఆమె అభివర్ణించారు. ఈ జోష్ షకీల్ విజయం ఖాయమని చెబుతోందని అన్నారు. కరెంట్, దరణి వద్దన్నోళ్లను కర్రు కాల్చి వాత పెట్టాలన్నారు. బిఆర్ఎస్‌ను గెలిపించడం ద్వారా కాంగ్రెస్, బిజెపిలకు బుద్ధి చెప్పాలన్నారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ పార్టీకి ఈ ఎన్నికల్లో రైతన్నలు మద్దతు ఇవ్వకూడదు. రైతన్నలకు రైతుబంధు మాత్రమే ఆపలా? ఎన్నికల కోడ్ చెప్పి సంక్షేమ పథకాలను ఆపేందుకు రాహుల్‌గాంధీ కుయుక్తులు పన్నుతున్నారు. నాలుగు ఓట్ల కోసం ప్రజల కడుపు కొట్టె నీచమైన దుర్మార్గానికి కాంగ్రెస్ తెరలేపింది. బీఆర్ఎస్ పార్టీ రాజకీయ సుస్థిరత సాధించింది.. రాజకీయ సుస్థిరత లోపిస్తే మన అవకాశాలు ఎత్తుకుపోయే ప్రమాదం ఉంది. బెంగుళూర్‌ని ఐటీలో క్రాస్ చేశాం.. ఐటీ హబ్‌లు వచ్చాయి.. ఇండస్ట్రియల్ జోన్స్ కూడా వస్తాయి. తెలంగాణను కేసీఆర్ ఎంతగానో అభివృద్ధి చేస్తున్నారు.

## పొంగులేటి ఇంట్లో ఐటి సోదాలు

(మొదటిపేజీ తరువాయి)

ఇళ్లల్లో, కార్యాలయాల్లో ఐటి సోదాలు జరుగుతున్నాయనే వార్త తెలియడంతో కార్యకర్తలు, అభిమానులు పొంగులేటి ఇంటి వద్దకు భారీగా చేరుకున్నారు. పది గంటల సమయంలో ఆందోళన చేశారు. పొంగులేటి నామినేషన్ వేస్తారా లేదా అనే ఆందోళనలో కార్యకర్తలు ఉన్నారు. చివరకు ఐటీ అధికారులు కేవలం రెండు గంటలు మాత్రమే నామినేషన్ వేసేందుకు సమయం ఇచ్చారు. దీంతో వెంటనే పొంగులేటి భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసిన వెంటనే పొంగులేటి తిరిగి ఇంటికి చేరుకున్నారు. రాఘవ నిలయంలో ఐటీ అధికారుల ముందు ఆయన హాజరయ్యారు. ఐటీ అధికారులు ఇచ్చిన సమయానికే నామినేషన్ దాఖలు కార్యక్రమం పూర్తి చేసుకుని ఐటీ అధికారుల ముందు శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. తనపై ఐటీ దాడులు ఉండొచ్చునని మూడు రోజుల క్రితమే పొంగులేటి ప్రకటించారు. ఆయన చెప్పినట్లుగానే ఐటీ అధికారులు సోదాలు చేశారు.

**ఇసికి ఫిర్యాదు చేసిన పొంగులేటి**

నామినేషన్ దాఖలు చేయనున్నానని తెలిసి కుట్ర పూరిత కోణంలో, నామినేషన్‌ను అడ్డుకునేందుకు ఐటి సోదాలు నిర్వహించారని, బిఆర్ఎస్ బీజేపీ ఫెవికాల్ బంధం ఏంటి అనేది దీంతో బయటపడిందని పొంగులేటి పేర్కొన్నారు. నామినేషన్‌ని అడ్డుకోవాలనుకోడం చూస్తుంటే బిఆర్ఎస్‌కు భయం పట్టుకున్నట్లు కనబడుతోందన్నారు. ఈ మేరకు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు.

## గంగులా కాచుకో..

(మొదటిపేజీ తరువాయి)

భాగస్వామ్యమయ్యేందుకు నాకు అవకాశమిచ్చిన కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు' అంటూ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. గురువారం కరీంనగర్‌లోని డిసిసి కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో పాటు పలువురు నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి గంగులపై నిప్పులు చెరిగారు. ఓటమి భయంతోనే దిక్కుతోచక గంగుల కమలాకర్ ప్రతి సమావేశంలో తనపై అవాకులు చెవాకులు పేలుతున్నారన్నారు. తన ఎదుగుదలను చూసి ఓర్వలేక కొంత మంది దుష్టశక్తులు తనపై కేసులు నమోదు చేయించి కుటుంబానికి 72 రోజుల పాటు దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై ఎస్సీ, ఎస్టీ కేసులతో పాటు ఇతర కేసులు కూడా పెట్టించింది మంత్రి గంగులనే శ్రీనివాస్ ఆరోపించారు. ప్రతి ఏటా శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను దగ్గరుండి నిర్వహిస్తోన్న గంగుల, ఇది నిజం కాదని ఆ స్వామివారిపై ప్రమాణం చేసేందుకు సిద్ధమా అని సవాల్ విసిరారు. రాబోయే ఎన్నికల్లో కరీంనగర్‌లో ఘన విజయం సాధించి గంగుల అక్రమాలు, ఆయన అనుచరుల ఆగడాలకు అడ్డుకట్టవేస్తామన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలో గంగుల కమలాకర్ భూములున్న ప్రాంతాల్లోనే అభివృద్ధి జరిగిందని, తీగల వంతెన ఏర్పాటు కూడా ఇందులో భాగమేనని ఆయన ఆరోపించారు. తీగల వంతెన ప్రాంతంలోని పేదల నుంచి గంగుల లాక్కొన్న 30 ఎకరాల భూమిని అభివృద్ధి చేసేందుకే తీగల వంతెన నిర్మించారన్నారు. ఈ తీగల వంతెన వల్ల ప్రజలకు చేకూరే మేలేమిటో గంగుల ప్రజలకు వివరించాలన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులతో అభివృద్ధి పనులు నిర్వహిస్తోన్న గంగుల తానే తీసుకువచ్చినట్లు సిగ్గులేకుండా ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. కరీంనగర్ గంగుల అనుచరులు కూల్చిన నివాసాలు, ఆక్రమించిన భూములకు సంబంధించిన బాధితులే ఆయనకు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. పౌరసరఫరాల శాఖ మంత్రిగా వ్యవహరిస్తూ ఎంత మేరకు వడ్ల కుంభకోణానికి పాల్పడ్డది ప్రజలకు అర్థమైందన్నారు. 40కిలోల బస్తాకు నాలుగు కిలోల కటింగ్ పెట్టి, పేద రైతుల నుంచి వేల కోట్లు కొల్లగొట్టిన పాపం ఇప్పుడు తగలబోతోందని శాపనార్థాలు పెట్టారు. గంగుల కమలాకర్ నియంతృత్వానికి, ఆయన గ్యాంగ్ అక్రమాలకు చరమగీతం పాడేందుకు కరీంనగర్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకునేందుకు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం అందించనున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, ఎస్ఏ మోసిన్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పడాల రాహుల్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రావణ్ నాయక్, మునిగంటి అనిల్, కుర్రపోచయ్య సలీముద్దీన్, లయాఖ్, గుర్రం వాసు తదితరులు పాల్గొన్నారు.

## 50 నుంచి 65 శాతానికి రిజర్వేషన్లు..

పాట్నా, నవంబర్ 9 : సీఎం నితీష్ కుమార్ నేతృత్వంలోని బీహార్ సర్కార్ కీలక రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. బీహార్లోని ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో రిజర్వేషన్ల పెంపుదల కోరుతూ రూపొందించిన 'రిజర్వేషన్ సవరణ బిల్లు'ను గురువారం రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది. రాష్ట్రంలోని ఇతర వెనకబడిన తరగతులు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కోటాను పెంచే బిల్లుకు మంగళవారం బీహార్ కేబినెట్ మంగళవారం ఆమోదం తెలిపింది. గురువారం సీఎం నితీష్ కుమార్ హాజరు కాకుండానే రాష్ట్ర అసెంబ్లీ ఈ బిల్లుకు ఆమోదం తెలిపింది. ఈ బిల్లు రాష్ట్రంలో రిజర్వేషన్ల కోటాను 50 శాతం నుంచి 65 శాతానికి పెంచుతుంది. ఆర్థికంగా వెనబడిన వర్గాల కోటా (ఈడబ్ల్యూఎస్) కోసం కేంద్రం 10 శాతం కోటాను కలుపుకుంటే మొత్తం రిజర్వేషన్లు 75 శాతానికి పెరుగుతాయి.

ఈ బిల్లు ప్రకారం చూసుకుంటే.. ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు 2 శాతం, ఓబీసీ, బీసీలకు కలిపి 43 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. ప్రస్తుతం బీహార్ రాష్ట్ర ఉద్యోగాల్లో, విద్యాసంస్థల్లో ఈబీసీలకు 18, ఓబీసీలకు 12 శాతం, ఎస్సీలకు 16 శాతం, ఎస్టీలకు 1 శాతం, వెనకబడిన తరగతుల మహిళలకు 3 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. అయితే రిజర్వేషన్ల విభజన బిల్లులో ఈడబ్ల్యూఎస్ని ప్రస్తావించకపోవడంపై బీజేపీ విమర్శిస్తోంది. కులాల సర్వేలో బీహార్ ప్రభుత్వం కావాలనే యాదవులు, ముస్లింల జనాభాను పెంచిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపించారు. అయితే బీజేపీ విమర్శలను సీఎం నితీష్ కుమార్ తిప్పికొట్టారు. తొమ్మిది పార్టీల మద్దతుతో కుల ప్రాతిపదికన జనాభా గణన జరిగింది, ప్రతీ ఒక్కరి ఆర్థిక పరిస్థితి పరిశీలించామని, ఈ విషయాన్ని ఇప్పటికే సభలో చెప్పాము, దీనిపై ఎందుకు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాంటూ బీజేపీని ప్రశ్నించారు. తక్షణమే ఈ బిల్లును అమలు చేయాలని ముఖ్యమంత్రి కోరారు.

## తోట సతీష్‌కు జాతీయ యోగ పురస్కారం



సిద్దిపేట రూరల్, నవంబర్ 09, (మనం న్యూస్): సిద్దిపేటకు చెందిన యోగ గురువు, తెలంగాణ రాష్ట్ర యోగ అధ్యయన పరిషత్ సభ్యులు, టివైఎస్ఏ జాయింట్ సెక్రటరీ తోట సతీష్ ఉత్తమ జాతీయ యోగ టెక్నికల్ అఫీషియల్ పురస్కారాన్ని అందుకున్నారు. గోవాలో జరుగుతున్న 37వ జాతీయ క్రీడోత్సవంలో ఈ పురస్కారాన్ని భారత యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డాక్టర్ జయదీప్ ఆర్య చేతుల మీదుగా గురువారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా యోగా విద్యకు చక్కటిప ప్రాధాన్యత లభిస్తుందని, భవిష్యత్తులో ఏషియన్ గేమ్స్, ఒలంపిక్ గేమ్స్‌లో కూడా యోగాను చేర్చడానికి ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. యోగ వల్ల మానసిక, శారీరక ఆరోగ్యంతోపాటు విద్య ప్రవేశాల్లో, ఉద్యోగాల్లో ప్రత్యేక రిజర్వేషన్‌లు పొందే అవకాశం ఉంటుందన్నారు. ఖేలో ఇండియా, నేషనల్ గేమ్స్ తదితర జాతీయ స్థాయి క్రీడా పోటీలకు సతీష్ టెక్నికల్ అఫీషియల్‌గా వ్యవహరిస్తున్నారన్నారు. ఆయన ఈ ప్రతిష్టాత్మక పురస్కారం పొందడం పట్ల తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి. శ్రీధర్‌రావు, ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్, ఉపాధ్యక్షులు రామచంద్రరావు, జాయింట్ సెక్రటరీ రాంరెడ్డి, జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, గౌరవఅధక్షులు కొమురవెల్లి అంజయ్య, యోగా అసోసియేషన్ సభ్యులు విక్రంరెడ్డి, చిప్ప ప్రభాకర్, రాజమల్లయ్య, రాజ్‌కుమార్, లింగమూర్తి, గంగాపురం శ్రీనివాస్‌తోపాటు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## టిడిపి నుండి కాంగ్రెస్‌లోకి పలువురి చేరిక


- టిడిపికి మండల అధ్యక్షులు రాములుచారి రాజీనామా



కొమురవెల్లి, నవంబర్ 09, (మనం న్యూస్): కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన టిడిపి పార్టీ మండల అధ్యక్షులు పబ్బోజు రాములు చారి టిడిపి పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యరిథ్థి కమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండా కప్పుకున్నారు. ఈస ందర్భంగా రాములుచారి మాట్లాడుతూ టిడిపిలో గత 20 సంవత్సరాల నుండి ఉమ్మడి చేర్యాల మండల అధ్యక్షులుగా కొనసాగానని, పార్టీకి ఇంత వరకు ఎన్నో సేవలు చేశానన్నా. మండలంలో ఎంతో మంది టిడిపి నాయకులు, కార్యకర్తలు పార్టీ నుండి ఆయా పార్టీల్లో చేరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా త్వరలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని, పార్టీ ద్వారా ప్రజలకు సేవ చేసే అవకాశం కలుగుతున్నందున కుమ్మరి ప్రతాప్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పరమేశ్వర్, చేర్యాల మార్కెట్ మాజీ ఛైర్మన్ ఆగంరెడ్డి, ఉడుముల బాల్‌రెడ్డి, ఉడుముల భాస్కర్‌రెడ్డి, కొమ్ము నరసింహరావు, మైనార్టీ నాయకులు ఎం.డి. జహీరుద్దీన్, ఆముద్లా దుర్గారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పోతుగంటి రవి, సార్వ లింగం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపితోనే అభివృద్ధి సాధ్యం

- ఎన్నికల ప్రచారంలో బిజేపి అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి



సిద్దిపేట, నవంబర్ 09, (మనం న్యూస్ ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమని బీజేపి సిద్దిపేట ఎమ్మెల్యే అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం సిద్దిపేటలో ఆయన ప్రచారం ప్రారంభించారు. ఉదయం డిగ్రీ కళాశాల మైదానంలో మార్నింగ్ వాకర్స్‌ను కలిసి బీజేపికి ఓటు వేయాలని కోరారు. అనంతరం పట్టణంలోని ప్రశాంత్ నగర్, బీడి కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఈసారి మార్పు ఖాయమని, కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. బీజేపికి ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని, సిద్దిపేట ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. ప్రజల దీవెనలతో తాను గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే సిద్దిపేట అభివృద్ధి జరిగందన్నారు. ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చ తనను గెలిపించాలని శ్రీకాంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షులు పత్రి శ్రీనివాస్ యాదవ్, కోడూరి నరేష్, చెంది సత్యనారాయణ, గోనె మార్కండేయులు, అంబటిపల్లి శ్రీనివాస్ యాదవ్‌రావు, దాబ నరేష్, పద్మలక్ష్మి, విజయ తదితరులు పాల్గొన్నారు.


# మోసపోతే గోసపడుతారు

- కేసీఆర్‌కు దుబ్బాక అంటే ఎంతో ప్రేమ
- ప్రభాకరన్నకు మనమంతా అండగా ఉండాలి
- బీజేపి, కాంగ్రెస్‌లతో ఒరిగేదేమీ లేదు
- ఈనెల 26న దుబ్బాకకు కేసీఆర్
- నామినేషన్ వేసిన దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి
- హాజరైన మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ అభ్యర్థి హరీష్‌రావు





దుబ్బాక/దుబ్బాకటౌన్, నవంబర్ 09, (మనం న్యూస్): మధ్యలో వచ్చి మాయమాటలు చెప్పి దుబ్బాక ప్రజలను మోసం చేసిన రఘునందన్‌రావు మాటలు వింటే మరోసారి దుబ్బాక ప్రజలు మోసపోతారని, మరోసారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ అభ్యర్థి హరీష్‌రావు అన్నారు. గత కొద్ది రోజుల క్రితం కత్తిపోటుకు గురైన దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి గురువారం నామినేషన్ వేసేందుకు హైదరాబాద్ నుండి ఆంబులెన్స్‌లో దుబ్బాకకు చేరుకోగా మంత్రి హరీష్‌రావు హాజరై ప్రభాకర్‌రెడ్డి వెంట నిలిచారు. అనంతరం ఇరువురు కలిసి దుబ్బాక రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రోడ్ షోలో మంత్రి హరీష్‌రావు పాల్గొని బిఆర్ఎస్ కార్యకర్తల్లో ఉత్తేజం నింపుతూ, కొత్త ప్రభాకర్‌రెడ్డి లేనప్పటికీ వారిలో ధైర్యం నింపారు. ప్రతి బిఆర్ఎస్ కార్య



కర్త ఒక ప్రభాకర్‌రెడ్డిగా మారి నేడు బిఆర్ఎస్ ప్రవేశపెట్టి మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారికి అర్ధమయ్యే విధంగా వివరించాలని సూచించారు. నేడు నామినేషన్ దాఖలుకే ప్రభాకర్‌రెడ్డికి మద్ధతుగా హాజరైన ప్రజలను చూస్తుంటే దుబ్బాకలో కొత్త ప్రభాకర్‌రెడ్డి విజయ ప్రభంజనం ఖాయమైందన్నారు. కొంతమంది కుట్ర వల్ల ప్రభాకరన్న కత్తిపోటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని. ఈ సమయంలో మనమంతా కొత్త ప్రభాకర్‌రెడ్డికి అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చీమకు కూడా హాని చేయనటువంటి ప్రభాకర్‌రెడ్డి పట్ల పలువురు కుట్రతో దాడి చేయించడం చాలా బాధాకరమని, దీన్ని మనమంతా ఈ ఎన్నికల్లో ఓటుతో తిప్పి కొట్టాలన్నారు. సాటి నాయకుడికి ఇంతటి ప్రమాదమెదురైనా కొంతమంది ప్రతిపక్ష నాయకులు కనీస మానవత్వం చాటకుండా ఇష్టమున్నట్లు మాట్లాడడం సిగ్గుచేటని, వారికి ప్రజలే ఈసారి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. దుబ్బాక ప్రజలంటే సీఎం కేసీఆర్‌కు ఎంతో ఇష్టమని, కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలిచిన తర్వాత దుబ్బాక నియోకజవర్గ అభివృద్ధికి అవసరమయ్యే నిధులను సీఎం కేసీఆర్ స్వయంగా వచ్చి ప్రకటిస్తారన్నారు. గత ఎన్నికల్లో దుబ్బాకకు రైలు, టెక్స్‌టైల్ పార్కు, రైతులకు ఎడ్లు, రెవెన్యూ ఆఫీస్ వంటి హామీలు ఇచ్చిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు హామీలు ఏమయ్యాయని, ఆయన మాయమాటలు విని ప్రజలు మరోసారి మోసపోవద్దని సూచించారు. మరో వైపు కాంగ్రెస్ పార్టీ నాయకులు గల్లీలో లేరు, ఢిల్లీలో లేరు కానీ వారి మాటలు మాత్రం కోటలు దాటుతున్నాయన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎరువుల కోసం పోలీస్ స్టేషన్‌ల ముందు చెప్పులు వరుసలో పెట్టి నిలబడిన రోజులు గుర్తున్నాయని, కానీ నేడు బిఆర్ఎస్ హయాంలో రైతులు స్వేచ్ఛగా తమకు నచ్చిన సమయంలో ఎరువులను సబ్సిడీ ద్వారా పొందే అవకాశం కలిగిందన్నారు. కేంద్రంలోనీ బీజేపి ప్రభుత్వం గ్యాస్‌తోపాటు నిత్యావసరాల ధరలు పెంచి ప్రజలపై భారం మోపిందని, దీన్ని గమనించిన కేసీఆర్ వచ్చే ఎన్నికల అనంతరం అధికారంలోకి రాగానే రూ. 400లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నారని, ప్రతి రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం, పింఛన్‌ను రూ. 5 వేలకు విడతల వారీగా పెంచడమే కాకుండా, అర్హులైన వారందరికీ రూ. 5 లక్షల బీమా ఇవ్వబోతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపి ఏనాడో అడుగంటిందని, ఈ ఎన్నికల్లో ఒకటి, రెండు సీట్లు మినహాయించి ఎక్కువ సీట్లు సాధించని వారు ఏం అభివృద్ధి చేస్తారని ఎద్దేవా చేశారు. ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త, నాయకుడు ఒక ప్రభాకర్‌రెడ్డి అయి ఇంటింటికి బిఆర్ఎస్ మేనిఫెస్టోను తీసుకువెళ్లాలని, కేసీఆర్ గెలుపు అనంతరం దుబ్బాకను రెవెన్యూ డివిజన్ చేసే బాధ్యత నేను తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కొత్త ప్రభాకర్‌రెడ్డికి అండగా, దుబ్బాక ప్రజల కోసం సీఎం కేసీఆర్ ఈనెల 26న దుబ్బాక రానున్నారని, ఆనాడు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికి తాళాలు వేసి సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని పిలుపినిచ్చి కదిలారు.

## ప్రతిపక్షాల మాయమాటలు ప్రజలు నమ్మరు

- బిఆర్ఎస్‌లో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం
- మంత్రి హరీష్‌రావు



మిరుదొడ్డి, నవంబర్ 09, (మనం న్యూస్): ప్రతిపక్ష నాయకుల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మంత్రి హరీష్‌రావు అన్నారు. గురువారం అక్బర్‌పేటభూంపల్లి మండల కేంద్రంలో ఖాజీపూర్, భూంపల్లి, వీరారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన సుమారు 200 మంది యూత్ సభ్యులు బిఆర్ఎస్‌లో చేరడంతో పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల్లో సముచిత స్థానం కల్పించకపోవడంతో పార్టీలపై వ్యతిరేకత పెరిగి బిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి యువత పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. బీజేపి, కాంగ్రెస్ నాయకుల మాయమాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. దుబ్బాక నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కంకణబద్ధుడై కూడవెల్లి వాగును జీవనదిలా ప్రవహించేలా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడం జరిగిందని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్ పని చేస్తుందన్నారు. కావున దుబ్బాక నియోజకవర్గ ప్రజలు ఆలోచించి నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించినట్లయితే మరింత అభివృద్ధిపరుచుకోవచ్చన్నారు. చేరిన వారిలో భానురెడ్డి, తిరుపతిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, మహేందర్‌రెడ్డి, నిఖిల్‌రెడ్డి, సందీప్, శ్రావణ్, మధుసూదన్, అఖిల్, రమేష్, మహేందర్, బాలకృష్ణ, భూపతి, తేజ, శేఖర్‌తోపాటుతోపాటు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పంజాల కవిత శ్రీనివాస్‌గౌడ్, నాయకులు వెంకట్‌రెడ్డి, బాలమల్లేశం గౌడ్, బాలకృష్ణ, లింగాల వెంకట్‌రెడ్డి, పర్శరాములు, చిరంజీవి ఉన్నారు.

## ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

- బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బిఆర్ఎస్ కృషి
- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్‌రెడ్డి



మిరుదొడ్డి, నవంబర్ 09, (మనం న్యూస్): నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని రాష్ట్ర నాయకులు తోట కమలాకర్‌రెడ్డి అన్నారు. గురువారం బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి దుబ్బాకలో నామినేషన్ వేస్తున్న సందర్భంగా మిరుదొడ్డి మండల కేంద్రంతోపాటు మిరుదొడ్డి మండల పరిధిలోని అల్వాల, అందె, చెప్యాల, అల్వాలతోపాటు ఆయా గ్రామాల బిఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీతో దుబ్బాకకు బయల్దేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల నాయకులు వారి రాజకీయ లబ్ధి కోసమే ప్రజల్లో తిరుగుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ రోజు ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలు అదే స్ఫూర్తితో నవంబర్ 30 వరకు పని చేస్తూ కార్యకర్తలు పని చేసి ప్రజలు ఓటు వేసేలా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు ధర్మారం బాబు, పిఎసిఎస్ ఛైర్మన్ లింగాల రాజలింగారెడ్డి, ఏఎంసి మాజీ ఛైర్మన్ సత్యనారాయణ, జిల్లా నాయకులు లింగం, నాయకులు సోమేశ్వర్‌రెడ్డి, కిష్టయ్య, హైమద్, దిలీప్‌రెడ్డి, నితిన్, కుమార్, సాయి, రమేష్, స్వామి, సత్తయ్య, నర్సింలు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ పాఠశాలలో నమూనా ఎన్నికలు

- ఎన్నికల పట్ల విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన



సిద్దిపేట అర్బన్, నవంబర్ 09, (మనం న్యూస్): ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన ఓటు వజ్రాయుధంగా సద్వినియోగం చేసుకొని సరైన నాయకున్ని ఎన్నుకునే విధానం విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండే అలవాటు చేయడం ద్వారా భవిష్యత్తులో భావితరాలకు ఓటును ఎలా వినియోగించుకోవాలో తెలిసి వస్తుందని కాకతీయ టెక్నో స్కూల్ కరస్పాండెంట్, ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గు మల్లారెడ్డి అన్నారు. గురువారం రోజున స్థానిక కాకతీయ టెక్నో పాఠశాలలో 2023 జనరల్ ఎన్నికల నేపథ్యంలో విద్యార్థులకు ఎన్నికలపట్ల అవగాహన కల్పించేందుకు నమూనా పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా 30 మంది విద్యార్థులు ఎన్నికల్లో పోటీ చేయగా, కొంతమంది మిలిటరీ వేషధారణలో సెక్యూరిటీగా నిలిచారు. అనంతరం విద్యార్థులు వారి ఓటును సేవచ్ఛాయుత వాతావరణంలో స్వేచ్ఛగా వినియోగించుకున్నారు. ఈసందర్భంగా ట్రస్మా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి మాట్లాడుతూ సామాజిక బాధ్యతలను విద్యార్థులకు చిన్ననాటి నుండే అలవాటు చేయడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులను అభినందిస్తున్నానన్నారు. సమాజంలోని ప్రతి అంశం పట్ల విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం కల్పించడం ద్వారా వారి సమాజం పట్ల బాధ్యత పెరుగుతుందన్నారు. అనంతరం ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజకీయ ఉనికి కోసమే ప్రతిపక్ష నాయకుల పోటీలు

- ఆత్మ కమిటీ ఛైర్మన్ భాస్కరాచారి



మిరుదొడ్డి, నవంబర్ 09, (మనం న్యూస్): రాజకీయంలో ఉనికిని కాపాడుకోవడం కోసమే ప్రతిపక్ష నాయకులు పోటీ చేస్తున్నారని ఆత్మ కమిటీ ఛైర్మన్ భాస్కరాచారి అన్నారు. గురువారం మిరుదొడ్డి విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల నాయకులు చెప్పే మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కేవలం వారి రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసమే బీజేపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు గ్రామాల్లో తిరుగుతున్నారన్నారు. బిఆర్ఎస్‌పై విమర్శలు చేయడం కాంగ్రెస్, బీజేపి పార్టీలకు తగదన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## జనగామ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా

- జనగామ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి
- నామినేషన్ దాఖలు



చేర్యాల, నవంబర్ 09, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రజలు తనను గెలిపిస్తే జనగామ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. జనగామ కాంగ్రెస్ అభ్యర్థి ప్రతాప్‌రెడ్డి గురువారం స్థానిక రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను నిజాయితీగా నియోజకవర్గ అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేస్తానని, ఈ ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు పాటుపడుతానన్నారు. డబ్బులు కుమ్మరించి గెలవాలని ప్రయత్నిస్తే అది కుదరదని, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని, తప్పకుండా కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని ఆయన ప్రజలను విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు గాలికి వదిలేసారని, కేసీఆర్ పాలనలో అవినీతి అక్రమాలు జరిగాయన్నారు. నిజమైన దీపావళి వచ్చే నెల 3వ తేదీ తర్వాత రాష్ట్ర ప్రజలకు వస్తుందని కొమ్మూరి అన్నారు. వారి వెంట సిపిఐ మాజీ ఎమ్మెల్యే సి.హెచ్. రాజారెడ్డి, కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే గొర్ల సిద్ధయ్య, మద్దూరు జెడ్పిటిసి గిరి కొండల్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం, కేంద్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం



జాజిరెడ్డిగూడెం, నవంబర్ 09, (మనం న్యూస్): రాష్ట్రం, కేంద్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మినర్సింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తుంగతుర్తి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామచంద్రయ్యతో కలిసి వెళ్లి నామినేషన్ వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గ అభివద్ది జరగాలంటే బీజేపీ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. నకిరేకల్ -తానంచర్ల, సూర్యాపేట-సిద్దిపేట రెండు జాతీయ రహదారులను బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్ది కడియం రామచంద్రయ్య, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, జిల్లా అధ్యక్షుడు బొబ్బ బాగ్యారెడ్డి, ఇస్తారపు మధుకర్, కన్వీనర్ కాపా రవికుమార్, పగిళ్ల శంకర్, కూర శంకర్, కడియం కళ్యాణ్‌చందర్, మోరపాక రాములు, బైరబోయిన నాగయ్య, జిన్న అశ్వీన్, జానర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి బిఆర్ఎస్ పార్టీకి పూర్తి మద్దతు



ఎల్బీనగర్, నవంబర్ 09, (మనం న్యూస్): తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి బిఆర్ఎస్ పార్టీకి పూర్తి మద్దతు ఇస్తుంది అని అధ్యక్షుడు మేడి పాపన్న అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బి ఆర్ ఎస్ పార్టీకి మద్దతు ప్రకటించింది. అందులో భాగంగా ఎల్బీనగర్లోని సీతార హోటల్లో ఎల్బీనగర్ అధ్యక్షుడు పంతం ఉపేందర్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ ఎల్బీనగర్ లో సమస్యలతో పాటు ఒక వెయ్యి గజాలలో మాదిగల సంక్షేమ భవనాల నిర్మించి ఇవ్వాలని కోరడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర ఎల్బీనగర్ ఇంచార్జ్ భాగంగా తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి బిఆర్ఎస్ పార్టీకి పూర్తిగా మద్దతుతో పాటుగా ఎల్బీనగర్లోని మాదిగల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తామని,ఆ సభకు ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ని రావాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి జీడి నరసింహ, ఆకారపురుకమ్మ, ఏసోబు, జయన్న, మొండి కత్తి ఎల్లయ్య, రామస్వామి, సంజన,అశోక్, మహేష్, దేవుని నరసింహ, కురుపాటి జగదీష్, నరసింహ, సైదులు, నాగన్న, ఇరువు రవి, బరిగల రామకృష్ణ, శంకర్, శ్రీనివాస్, జైపాల్, లక్ష్మయ్య, రామకృష్ణ, వెంకన్న, బాబు, గణేష్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్‌కు మద్దతుగా తరలిన శ్రేణులు



కుత్బుల్లాపూర్, నవంబర్ 09, (మనం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రస్తుత శాసనసభ్యులు కేపీ వివేకానంద గురువారం సర్కిల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అంతకుముందు వివేకానాలకు మద్దతుగా నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం కొత్తుల్లాపూర్ జంట సర్కిల్‌తో పాటు నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ దుండిగల్ కొంపల్లి మున్సిపాలిటీల నుంచి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ నేతలు కార్యకర్తలు సూరారం లోని కట్టమైసమ్మ ఆలయం వద్దకు తరలివచ్చారు అక్కడి నుండి భారీ ర్యాలీగా కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ నుంచి సీనియర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉద్యమ నేత ఆలీ ఆధ్వర్యంలో సుమారు 500 మంది కార్యకర్తలు మహిళలుతో పాటు 200 మంది మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొనడంతో టిఆర్ఎస్ శ్రేణులు హర్షత్ రేఖలు వ్యక్తం అవుతున్నాయి.

## నామినేషన్ దాఖలు చేసిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి




కుత్బుల్లాపూర్, నవంబర్ 09, (మనం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి గురువారం భారీ ర్యాలీగా తరలివచ్చి కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని, ప్రజలందరూ కలిసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## నామినేషన్ దాఖలు చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి కేపి వివేకానంద్ గౌడ్

- సూరారం కట్టమైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నామినేషన్‌కి భారీ ర్యాలీగా బయలుదేరిన వివేకానంద్




కుత్బుల్లాపూర్, నవంబర్ 09, (మనం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బి.ఆర్.ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద్ గౌడ్ కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలంలో రెండు నామినేషన్లు దాఖలు చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని డివిజన్లో మున్సిపాలిటీలు నుండి కార్యకర్తలు నేతలు భారీ ర్యాలీగా తరలివచ్చి టిఆర్ఎస్ అభ్యర్థి కే పి వివేకానంద గౌడ్‌కు మద్దతుగా భారీ ర్యాలీగా తరలివచ్చారు. సూరారం కట్ట మైసమ్మ అమ్మవారి ఆలయంలో వివేకానంద, ప్రభుత్వ విప్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ ర్యాలీగా నామినేషన్ దాఖలు చేయడానికి బయలుదేరారు.

# కర్ణాటకలో కాంగ్రెస్ వచ్చింది కరెంటు పోయింది

- జనంలో ఉండే నాయకుడు కావాలా
- జైల్లో ఉండే నాయకుడు కావాలా?
- కోడంగల్ ప్రజలు అమ్ముడు పోయేవారు కాదు
- రెండేళ్లలో లక్షాఇరవై ఐదు వేల ఎకరాలకు సాగునీరు అందిస్తాం
- కోడంగల్‌ను రెవెన్యూ డివిజన్ గా మారుస్తాం
- కోడంగల్‌లో మంత్రి కేటీఆర్
- కోడంగల్‌లో దొంగలు-దొరలు ఒక్కటయ్యారు
- పట్నం నరేందర్ రెడ్డి



కోడంగల్, నవంబర్ 09, (మనం న్యూస్): కోడంగల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బిఆర్ఎస్ తరపున పట్నంనరేందర్ రెడ్డి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈసందర్భంగా హాజరైన రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి కెటిఆర్ గారికి కోడంగల్ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. పట్టణంలోని బండల ఎల్లమ్మ దేవాలయం నుండి అంబేద్కర్ కూడలి వరకు యువకులు భారీ ఎత్తున బైకు ర్యాలీ నిర్వహించారు. ఒగ్గడోలు కళాకారులు తమ కళావిన్యాసాలతో, ఘనంగా స్వాగతం పలికారు. తెలంగాణ సాంప్రదాయం ప్రకారం బోనం ఎత్తుకుని మహిళలు తమ సాంప్రదాయంతో స్వాగతించగా,మహిళలు యువతీ యువకులు ఆటపాటలు బొడ్డెమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని, బిఆర్ఎస్ గెలుపు ను ఎవరూ ఆపలేరని అన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంటు కష్టాలు వస్తాయని, స్కాంలు పెరుగుతాయనీ అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు వందల మంది యువకులను బలి తీసుకున్న పార్టీ కాంగ్రెస్ అని ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ఇచ్చిన పార్టీ తమదని చెప్పుకునే కాంగ్రెస్ నాయకులకు సిగ్గులేదన్నారు. ఓటు నోటు విషయంలో యాభై లక్షల రూపాయలతో పట్టుబడి కోడంగల్ విలువ తగ్గించిన నాయకుడు రేవంత్ రెడ్డి యని, అతిత్వరలో ఆయన జైలుకెళ్ళడం ఖాయమని దుయ్యబట్టారు. నరేందర్ రెడ్డి నిత్యం ప్రజల్లో ఉంటాడనీ, అభివృద్ధి గురించి తెలిసిన వ్యక్తి అని, జనంలో ఉండే నరేందర్ రెడ్డి కావాలో? జైల్లో ఉండే రేవంత్ రెడ్డి కావాలో? కోడంగల్ ప్రజలు ఆలోచించమని హితువు పలికారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ మీద పోటీచేయడం కాదు ఇక్కడున్న నరేందర్ రెడ్డి పై గెలవమని సవాల్ చేశారు. ఈసారి బిఆర్ఎస్‌ను గెలిపిస్తే రెండేళ్లలో కృష్ణా జలాలు తీసుకువచ్చి కోడంగల్ నియోజకవర్గ పరిధిలో లక్షా ఇరవై ఐదు ఎకరాల కు సాగునీరందిస్తామన్నారు. కోడంగల్ పట్టణంలో వంద ఎకరాల్లో పరిశ్రమలు నెలకొల్పి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. కోడంగల్ ను రెవెన్యూ డివిజన్ గా మార్చుతాననీ, ఇంజనీరింగ్ కళాశాల నిర్మిస్తామని, మద్దూరు మండలాన్ని మున్సిపల్ పట్టణంగా మారుస్తామని, బొంరాస్ పేట్ మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల, మరియు నర్సింగ్ కళాశాల నిర్మిస్తామని హామీ ఇచ్చారు. డబ్బులతో పిసిసి పదవిని కొనుకున్న రేవంత్ నువ్వు కోడంగల్‌లో లీడర్లను కొనవచ్చు కానీ కోడంగల్ ప్రజలను కొనలేవనీ, కోడంగల్ ప్రజలు అమ్ముడు పోయేవారు కారనీ, నిఖార్సయిన గులాబీ సైనికులనీ తనదైన శైలిలో రేవంత్ రెడ్డి పై అస్త్రాలు సంధించారు.యాభై ఏళ్ళ పాలనలో కాంగ్రెస్ నాయకులు చేయని అభివృద్ధిని నరేందర్ రెడ్డి ఐదేళ్ళలో చేశారని గుర్తుచేశారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తన ఐదేళ్ల పాలనలో కోట్లరూపాయలతో అభివృద్ధి చేశానని, మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. తనపై గెలవడానికి కోడంగల్‌లో దొరలు దొంగలు ఒక్కటయ్యారు అని ఘాటు విమర్శలు చేశారు. ఈకార్యక్రమంలో గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహెందర్ రెడ్డి, బిఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటోనికి బయటోనికి మధ్య పోటీ

- స్వార్థ ప్రయోజనాల కోసమే పరాయి వ్యక్తులు
- తాండూరు కు వచ్చారు భవిష్యత్తు కోసం
- తాండూరు ప్రజలు గుణపాఠం చెప్పాలి
- పైలెట్ కోసం తరలొచ్చిన జనం
- గెలిచేది నేనేనని తొడగొట్టిన ఎమ్మెల్యే పైలెట్
- అట్టహాసంగా నామినేషన్ ర్యాలీ
- ఎంపీ రంజిత్ రెడ్డితో కలిసి నామినేషన్ దాఖలు





వికారాబాద్ నవంబర్ 09 (మనం ప్రతినిధి): తాండూరులో ఇప్పుడు జరిగే ఎన్నికలలో ఇంటోడికి బయటోనికి మధ్య పోటీగా. స్వార్థ రాజకీయాల కోసమే కుట్రలు పన్నుతూ బయటోడు తాండూర్లో పాగా వేసేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు.తాండూరులో గులాబీ పార్టీ జోష్ ఫుల్గా కనిపించింది. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కోసం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి గులాబీ దండు కదిలొచ్చింది. గురువారం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రెండో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. పట్టణంలోని నివాసంలో వేద పండితులతో పూజలు, ముస్లిం మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థనాలు చేశారు. నామినేషన్ దాఖలును పురస్కరించుకుని తాండూరు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి ర్యాలీ చేపట్టారు. అక్కడి నుంచి ఇందిరా చౌరస్తా, మల్లప్ప మడిగ, శివాజీ చౌరస్తా మీదుగా విజయ విద్యాలయ పాఠశాల వరకు ర్యాలీ కొనసాగింది.ఈ ర్యాలీలో చేవేళ్ల ఎంపీ రంజిత్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొన్నారు. గులాబీ జెండాలతో నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి తాండూరు పట్టణంలోని పలు వార్డుల నుంచి నేతలు.. కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. పురవీధులు మొత్తం గులాబీ మయంగా మారాయి. రహదారులు మొత్తం జనసంద్రోహంతో నిండిపోయింది. ర్యాలీలో వాహనం నుంచి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ప్రజలకు, కార్యకర్తలకు అభివాదం చేశారు. చేతులెక్కి మొక్కి ఆదరించాలని కోరారు. నేతలు, కార్యకర్తల అభిమానంకు అనుగుణంగా పైలెట్ రోహిత్ రెడ్డి పలు రకాలుగా అభివాదాలు చేసి ఆకట్టుకున్నారు. కార్యకర్తలు, నేతలు కూడా జోష్ మీద ముందుకు సాగారు. జై రోహితన్న అంటూ విన్యాసాలను ప్రదర్శించారు. అనంతరం ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ నేతలు, కార్యకర్తల అభిమానంకు ధన్యవాదాలు తెలిపారు. తాండూరులో కొనసాగిన నామినేషన్ ర్యాలీ విజయోత్సవ ర్యాలీని తలపించిందన్నారు. ఇంటోనికి బయటోనికి మధ్య ఈ అసెంబ్లీ పోరు సాగుతోందని అన్నారు. దొంగలు, విచ్చిన్న శక్తులు ఏకమై తాండూరు పై కుట్రలు పన్నుతున్నారని అన్నారు. డబ్బు సంచులతో తాండూరు ప్రజల ఆత్మాభిమానాలను కొనలేరని అన్నారు. తాండూరు భవిష్యత్తుతో ఆడుకుంటున్న శక్తులకు గుణపాఠం చెప్పాలన్నారు. స్వార్థ ప్రయోజనాలకు వచ్చిన వారికి ఇక్కడ స్థానం లేదన్నారు. తాండూరులో నిలిచేది.. నేనే.. గెలిచేది.. నేనే అంటూ ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ హవా కొనసాగుతోందని అన్నారు. తాండూరుతో పాటుతో జిల్లాలో అన్నిస్థానాలను కారు కైవసం చేసుకుంటుందన్నారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే తల్లి ప్రమోదిని రెడ్డి, తండ్రి విఠల్ రెడ్డి. సతీమణి ఆర్తిరెడ్డి. సోదరుడు రితేష్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తం రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, వైస్ చైర్ పర్సన్ దీపా నర్సింలు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అప్పూ (నయూం), నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్ చారి, నేతలు, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు. ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా మహేశ్వరంలో శ్రీరాములు నామినేషన్

- తరలివచ్చిన అశేష జనవాహిని- భారీ బైక్ ర్యాలీ
- బండి సంజయ్ రాకతో పులకించిన తుక్కుగూడ
- కర్మన్ ఘాట్ నుంచి అడుగడుగునా జననీరాజనం
- కిక్కిరిసిన బాలాపూర్ - స్థంభించిన మహేశ్వరం
- ర్యాలీలో పాల్గొన్న బీజేపీ అతిరథమహారథులు



ఎల్బీనగర్, నవంబర్ 09, (మనం న్యూస్): డబుల్ బెడ్ రూమ్స్ ను పాతబస్తీకి చెందిన ఎంఐఎం గుండాలు, ఓ వర్గానికి కట్టబెట్టి బంగ్లాదేశ్‌గా మార్చే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్. ఇవాళ అందెల శ్రీరాములు నామినేషన్ సందర్భంగా తుక్కుగూడ వరకు ర్యాలీలో పాల్గొన్నారు. రోజుకు వంద శిలాఫలకాలు వేసిన మంత్రి సబితారెడ్డి అభివృద్ధి ఎక్కడ జరిగిందో చూపాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. మహేశ్వరం నియోజకవర్గానికి పట్టిన శని డిసెంబర్ 3న తొలిగిపోనుందని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. ఇవాళ బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. మహేశ్వరం మీద పడి దోచుకునేందుకు వచ్చిన తోడేళ్ల గుంపును పొలిమేర వరకు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు శ్రీరాములు యాదవ్. బీఆర్ఎస్, ఎంఐఎం ఉమ్మడి అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి, మరో వలసపక్షి కేఎల్ఆర్ కు ఈ ప్రాంతంలో స్థానం లేదన్నారు. ఉదయం కర్మన్ ఘాట్ హనుమాన్ టెంపుల్ నుంచి బయలు దేరిన ర్యాలీకి బాలాపూర్, ఫహాడీషరీఫ్, తుక్కుగూడ, మహేశ్వరం వరకు అఖండ స్వాగతం పలికారు. యువకులు, పార్టీ శ్రేణులు, కాషాయదళం కవాతు తొక్కింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, బీజేపీ అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్, చీకోటి ప్రవీణ్, పాపయ్య గౌడ్, జంగయ్య, దేవేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధు లు, పార్టీ ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జనసేన పార్టీకి గాజు గ్లాసు గుర్తు వచ్చేనా?

- తాండూరులో జనసేన పరిస్థితి ఏంటి
- స్వతంత్ర అభ్యర్థిగానే నామినేషన్ వేసిన జనసేన పార్టీ నేత శంకర్ గౌడ్

వికారాబాద్, నవంబర్ 09, (మనం ప్రతినిధి): తెలంగాణలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి -జనసేన అలయన్స్ ఖరారు అయిందని బిజెపి జనసేన అలయన్స్‌లో భాగంగానే వికారాబాద్ జిల్లా తాండూరు అసెంబ్లీ నియోజకవర్గంలో జనసేన పార్టీకి కేటాయించబడిందని తాడూరు జనసేన అభ్యర్థి శంకర్ గౌడ్ పేర్కొన్నారు. జనసేన తరపున తాండూర్‌లో గురు వారం నామినేషన్ దాఖలు చేసిన అనంతరం మీడియతో మాట్లాడారు. తాండూర్‌లో పోటీ చేయడము ఎంతో ఆనందం కలిగిస్తుందని అభ్యర్థి శంకర్ గౌడ్ అన్నారు. జనసేన అధినాయకుడు పవన్ కళ్యాణ్ మంచి రాజకీయ పరిజ్ఞాతతో వ్యవహరిస్తూ మంచి మనస్తత్వంతో ముందుకు సాగుతున్న మహా నాయకుడు అని అన్నారు ఆయన నాయకత్వంలో నేను తాండూర్ నుంచి జనసేన అభ్యర్థిగా బిజెపి ఆలయం సరుకున మద్దతుతో పోటీ చేయడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు దేశ రక్షణ సమగ్రతల కోసం దేశ ఆర్థిక విధానాలు సంస్కరణల కోసం దేశ ప్రధాని నరేంద్ర మోడీ మరియు హోం మంత్రి దేశ కేంద్ర హోం మంత్రి అమిత్ షా గారు జాతీయ బిజెపి అధ్యక్షులు నడ్డా గారు మరి ఎందరో బిజెపి ప్రముఖులు కృషి చేస్తున్నారని అదేవిధంగా రాష్ట్రంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి గారు మరి బండి సంజయ్ గారు చాలామంది ప్రముఖులు రాష్ట్రంలో టిఆర్ఎస్ దుష్ట పాలనను రాచరిక పాలనను కుటుంబ పాలనను అంతమొందించాలని ప్రయత్నిస్తున్నారు అందుకు అనుగుణంగానే తెలంగాణలో బిజెపి జనసేన కలయిక ఐక్యత ప్రారంభమైంది ఇందులో భాగంగా తెలంగాణలో మేము కోరిన 11 సీట్ల విషయంలో 8 సీట్లు బిజెపి జనసేనకు కేటాయించింది అందులో తాండూరు నుండి నన్ను అభ్యర్థిగా నిలపడము నా అదృష్టంగా భావిస్తున్నానని బిజెపి జనసేన ఆలయన్స్ నాయకుడు పార్టీ అభ్యర్థి శంకర్ గౌడ్ వివరించారు తాండూరుతో పాటు రాష్ట్రంలో మేము ఎట్టి పరిస్థితుల్లో మాకు కేటాయించిన అన్ని స్థానాల్లో విజయం సాధిస్తామని పేర్కొంటున్నారు తాండూరులో నా విజయం ఖాయమని రుజువైందన్నారు.

## మధు యాష్కీ గౌడ్ నామినేషన్

- హయత్ నగర్ నుండి చైతన్యపురి వరకు భారీ ర్యాలీ
- ర్యాలీలో పాల్గొన్న తీన్మార్ మల్లన్న




ఎల్బీనగర్, నవంబర్ 09, (మనం న్యూస్): హయత్ నగర్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ తల్లి సులోచన ఆశీస్సులు తీసుకొని, కొత్తపేట్ లోని ప్రసన్న మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం తన నామినేషన్ పత్రాలను ఆర్వో కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇక యుద్ధం మొదలైంది, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎల్బీనగర్ గడ్డపై భారీ మెజార్టీతో కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందని భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వజీర్ ప్రకాష్ గౌడ్, తీన్మార్ మల్లన్న, న్యాయవాది చలకాని వెంకట్ యాదవ్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



యాఖత్ పురా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సామ సుందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అనుచరులు మరియు కార్యకర్తలతో ర్యాలీగా వచ్చిన ఆయన చంపాపేట రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయం వద్దకు చేరుకొని నామినేషన్ దాఖలు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరోసారి బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని అన్నారు. ఈసారి యాఖత్ పురా నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ స్వప్నా రెడ్డి. డివిజన్ అధ్యక్షులు మెట్టు భాస్కర్ రెడ్డి.నర్సింగరావు. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.
- ఎల్బీనగర్, నవంబర్ 9 (మనం న్యూస్)



మలక్ పేట నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సంరెడ్డి సురేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. గడ్డి అన్నారంలోని బిజెపి కార్యాలయం నుంచి భారీ ర్యాలీని ఎమ్మెల్యే రాజా సింగ్ ప్రారంభించారు. ఈ ర్యాలీ మలక్ పేట ప్రధాన రహదారి గుండా కొనసాగింది. అంతరం నల్గొండ క్రాస్ రోడ్డులోని ఆర్వో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా అభ్యర్థి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ మలక్ పేటలో ఎంఐఎం నేతల గూండాయిజం అణిచి వెయ్యాలంటే బిజెపి గెలుపుతోనే సాధ్యమవుతుందని అన్నారు. మలక్ పేటలో కాషాయజెండా ఎగురవేయడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. మలక్పేటలో అభివృద్ధి కుంటుపడిందని, బీజేపీ గెలుపు తప్పనిసరి మారిందని ప్రజలు గుర్తిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్ జీ నాయకులు సందడి సురేందర్ రెడ్డి. లింగాల హరి గౌడ్, వినోద్ గౌడ్ పాల్గొన్నారు.
- ఎల్బీనగర్ నవంబర్ 9 (మనం న్యూస్)

# జనం మెచ్చిన నేత... జగదీష్ నామినేషన్

- పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన మహిళలు, కార్యకర్తలు, అభిమానులు
- డప్పు దరువుల మధ్య మెడికల్ కళాశాల నుండి పిఎస్సార్ సెంటర్ వరకు భారీ ర్యాలీ
- బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తరుపున నామినేషన్‌ను దాఖలు చేసిన గుంటకండ్ల
- నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం
- సూర్యాపేటలో మూడవ సారి గులాబి జెండా ఎగువేస్తాః మంత్రి





సూర్యాపేట, నవంబర్ 09, (మనం ప్రతినిధి): రాష్ట్రం ఏర్పడిన తొమ్మిన్నర సంవత్సరాలలోనే ఇచ్చిన ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నేరవేర్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కేసిఆర్‌కే దక్కుతుందని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గురువారం నామినేషన్ సందర్భంగా స్వగ్రామం నాగారం మండలం పాలెం, అర్వపల్లి యోగానంద లక్ష్మీనర్సింహస్వామి, నెమ్మికల్‌లోని దండుమైసమ్మ ఆలయం, పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయాలలో నామినేషన్ పత్రాలతో మంత్రి జగదీష్‌రెడ్డి సునీత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల నుండి వేలాది మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు అధిక సంఖ్యలో మహిళలు డప్పు దరువుల మధ్య నృత్యాలతో ప్రధాన కూడలిమీదుగా పిఎస్సార్ సెంటర్ వరకు ర్యాలీగా చేరుకుని స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ తరుపు నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రాబోయే రోజుల్లో 4వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ఐటి హబ్‌ను విస్తరించామని, ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాలలో వెలుగు నింపామని, 30 ఏళ్లు మురికి ముసి నీటిని తాగించిన పాపం కాంగ్రెస్ పార్టీదేనని విమర్శించారు. 24 గం. కర్నాటకలో కరెంట్ ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను విమర్శించడం సిగ్గు చేటని అన్నారు. సిఎం కేసిఆర్ సారథ్యంలో గొప్పగా కొనసాగుతున్న పరిపాలనను 3వసారికూడా అధికారం చేపడతామని జోస్యం చెప్పారు. దీనికి ఇక్కడికి తరలివచ్చిన ప్రభంజనమే కారణమని, సూర్యాపేట సెగ్మెంట్‌లో మరోసారి విజయం ఖాయమని, ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలే తనకు ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు. 7 దశబ్దాల ప్రజాస్వామ్య పాలనలో ఇచ్చిన మ్యానిఫేస్టోను నూటికి నూరుశాతం అమలు చేసిన ఏకైక పార్టీ దేశంలోనే బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని అన్నారు. 2014, 2018లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నేరవేర్చానని అన్నారు. చెప్పకున్న మెడికల్ కాలేజ్, తీసుకువచ్చానని పేటను మెడికల్ హబ్‌గా మార్చానని అన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలు జన జీవితాలలో వెలుగులు నింపాయన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గులాబి పార్టీకి ఎదురులేదని, 70 ఏళ్లలో జరగని పురోగతి కేవలం 6 ఏండ్లలో చేసిన చూపామని తెలిపారు. దేశమంతా ఒకపూట తింటు మరోపూట పస్తులుంటున్న తరుణంలో ప్రజలు మూడుపూటల తిండి తింటున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే అని రాష్ట్ర తలసరి ఆదాయం, విద్యుత్ వినియోగంలో దేశంలోనే నెం వన్ ఉందన్నారు. ఉమ్మడి నల్లగొండ గడ్డ కేసిఆర్ అడ్డాఅని ఖచ్చితంగా 12కు 12 స్థానాలు క్లీన్ స్వీప్‌చేసి గులాబి జెండాను ఎగువేస్తామన్నారు. రైతుబీమా తరహాలోనే 93 లక్షల కుటుంబాలకు కేసిఆర్ బీమా, రూ. 400లకే వంటగ్యాస్, రైతు బంధుపెంపు, ఆసరా పెన్షన్ రూ. 5000, దివ్యాంగులకు రూ. 6000, సౌభాగ్య లక్ష్మి, అన్నపూర్ణ పథకం ద్వారా అందరికి సన్నబియ్యం, కేసిఆర్‌ఆరోగ్య రక్ష ద్వారా రూ. 15 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం, ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి, మహిళా పొదుపు సంఘాలకు స్వంత భవనాలు, అగ్రకులాల పేదలకు సైతం గురుకులాలు నిర్మాణం చేయడం జరుగుతుందని అన్నారు. పేటను ప్రపంచ స్థాయి పట్టణాలలో ఒకటిగా నిలబెట్టడమే తన కలని గుర్తుచేశారు. ఇదే జోష్ ఈ నెల 30 తేదివరకు కనబడితే ప్రతి పక్ష పార్టీలకు దిమ్మతిరిగేలా ఓటుతో సమాధానం చెప్పాలని మంత్రి పిలుపునిచ్చారు.

## బీఆర్ఎస్ పార్టీతోనే భరోసా

- ఎమ్మెల్యే సైదిరెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం



గరిడేపల్లి, నవంబర్ 09, (మనం న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శుక్రవారం మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో సర్పంచ్ జోగు సరోజిని పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీతోనే భరోసా ఉంటుందని అభివద్ధి సంక్షేమం కావాలంటే కారు గుర్తుపై ఓటు వేసి సైదిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోగు ఆరవింద్‌రెడ్డి, సత్యనారాయణ, నందిపాటి సైదులు, ఎంపీటీసీ రాంసైదులు, సుందరి భసవయ్య, శ్రీనివాస్, అంజి, చంద్రయ్య, వెంకటేశ్వర్లు, గోపయ్య, వెంకన్న, మల్లయ్య, రాంబాబు, ఉపేందర్, సాయి, రఫీలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పని చేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు




హుజూర్‌నగర్, నవంబర్ 09, (మనం న్యూస్): మిత్రధర్మాన్ని పాటించి సీపీఐ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులకు పనిచేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో గురువారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణలో సీపీఐ, కాంగ్రెస్ పొత్తులో భాగంగా పార్టీ అధిష్టానం మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని నేడు హుజూర్‌నగర్‌లో జరగనున్న కాంగ్రెస్ రోడ్డు షోలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఉస్తేల సృజన, ధనుంజయనాయుడు, నారాయణరెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, మల్లేశ్వరి, పున్నయ్య, పాపిరెడ్డి, రమేష్, సత్యనారాయణ, కోటమ్మ, జడ శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కిశోర్‌కు ఎన్నికల ఖర్చులకు చిన్నారి చేయూత



తుంగతుర్తి, నవంబర్ 09, (మనం న్యూస్): మండల కేంద్రంలో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా మండల కేంద్రానికి చెందిన గునిగంటి సతోష్-సింధుజ దంపతుల కుమార్తె గునిగంటి శహన్వీ కేసీఆర్ కిట్టు కింద వచ్చిన రూ. 13116/-లను చిన్నారి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌కు అందజేశారు. చిన్నారి చేయూతనందించడంతో ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలోస్థానికబీఆర్ఎస్‌నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేశా ఆశీర్వదించండి

- హుజూర్‌నగర్‌ను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతా
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



హుజూర్‌నగర్, నవంబర్ 09, (మనం న్యూస్): హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో గత 25సంవత్సరాల కాలంలో జరగని అభివృద్ధి నాలుగున్నర సంవత్సరాల పాలన కాలంలో రూ. 4వేల కోట్ల రూపాయలతో అన్ని రంగాల్లో హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థిగా శానంపూడి సైదిరెడ్డి గురువారం తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి వేధపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారి ఆశీర్వచనాలు పొంది క్యాంపు కార్యాలయం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా నామినేషన్ వేసేందుకు వెళ్ళారు. అమరవీరుల స్తూపం, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్య.. ప్రజలతోనే ఉంటూ వారి సమస్యలు తీరుస్తూ హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తు వచ్చే నాయకులను పట్టించుకోవద్దన్నారు. హుజూర్‌నగర్‌లో భారీ మెజార్టీతో గెలుస్తానని ప్రజల ఆశీర్వధం నాకే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా. గట్టు శ్రీకాంత్‌రెడ్డి, కాసోజు శంకరమ్మ, డా. రమణనాయక్, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

- మంత్రి, ఎమ్మెల్యే
- నామినేషన్ పత్రాలతో శ్రీయోగానంద లక్ష్మినర్సింహా స్వామి దేవాలయంలో
- పూజలు చేసిన మంత్రి, ఎమ్మెల్యే



జాజిరెడ్డిగూడెం, నవంబర్ 09, (మనం న్యూస్): రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ అన్నారు. గురువారం జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మినర్సింహాస్వామి దేవాలయంలో నామినేషన్ పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా జాజిరెడ్డిగూడెం జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ ఆధ్వర్యంలో మంత్రి, ఎమ్మెల్యేలను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. బీఆర్ఎస్‌ను ఈఎన్నికల్లో మూడోసారి గెలిపిస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, పీఏసీఎస్ ఛైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, దేవాలయ ఛైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మ శ్రీనివాస్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చూసి ఓటేయండి



తిరుమలగిరి, నవంబర్ 09, (మనం న్యూస్): నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ఓటేయండి అని తుంగతుర్తి టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. నామినేషన్ వేశారు. అనంతరం తుంగతుర్తిలో ప్రచారం నిర్వహిస్తు మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు పంట పెట్టుబడికి ఎకరాకు రూ. 10వేలు, 24గంటల ఉచిత విద్యుత్ గోదావరి జలాలు తీసుకొచ్చి అన్ని కుంటలు చెరువులు నింపి చివరి భూములకు నిరంధించి రైతుల బీడు భూములను సాగులోకి తీసుకొచ్చామని చెప్పారు. రైతు ఏకారణం చేతనైన చనిపోయిన రూ. 5లక్షల బీమా కల్పించామని చెప్పారు. పేదింటి ఆడబిడ్డ పెళ్లి చేయడానికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అన్ని వర్గాల ప్రజలకు పండుగలకు అందిచామని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసుతి అయితే కేసీఆర్ కిట్టు అందించి ఆడబిడ్డకు రూ. 13వేలు, మగ బిడ్డకు రూ. 12వేల అందిస్తున్నామని చెప్పారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే పించన్లను రూ. 3వేల నుండి రూ. 5వేల వరకు దశల వారీగా పెంచి అందిస్తామని తెలిపారు. మహిళకు రూ. 400లకు గ్యాస్ అందిస్తామని చెప్పారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కేసీఆర్ బీమా కల్పిస్తున్నారని చెప్పారు. దళిత బంధు భారతదేశంలో ఏరాష్ట్రంలో ఇంత వరకు ఇవ్వలేదని చెప్పారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుడ్ల యుగేందర్‌రావు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీని గెలిపిస్తే అభివృద్ధి చేస్తాం



తిరుమలగిరి, నవంబర్ 09, (మనం న్యూస్): బీజేపీ పార్టీ అభ్యరి కడియం రామచంద్రయ్యను గెలిపిస్తే తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం తుంగతుర్తి తహసిల్దార్ కార్యాలయంలో బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్యతో నామినేషన్ వేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడి ప్రభుత్వం తుంగతుర్తి నియోజకవర్గానికి రహదారులు, విద్యుత్తు, ఉచిత బియ్యం సరఫరా వంటి సంక్షేమ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందిస్తున్నారని చెప్పారు. కేసీఆర్, కాంగ్రెస్ పార్టీ కుటుంబ పాలన నడుస్తుందని చెప్పారు. బీజేపీ అభ్యర్థిని గెలిపిచినట్లయితే తుంగతుర్తి నియోకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, సంకినేని రవీందర్, కడియం కళ్యాణ్, వై. దీనదయాల్, ఎం. యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన రాంరెడ్డి దామోదర్‌రెడ్డి



సూర్యాపేట టౌన్, నవంబర్ 09, (మనం న్యూస్): సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ ర్యాలీతో జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయానికి చేరుకుని నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి అందజేశారు. అనంతరం మాట్లాడుతూ సూర్యాపేటలో గడిచిన 9సంవత్సరాల కాలంలో అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా బిఆర్ఎస్ ప్రభుత్వం మారిందని, ప్రభుత్వం అందించే ప్రతి పథకం ఆ పార్టీలోని కార్యకర్తలకు మాత్రమే లబ్ధి చేకూరుతుందని, ప్రజలు దీనిని గమనించి రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందని అన్నారు.

## ఆధార్ కార్డు లింక్ తప్పని సరి

సూర్యాపేట టౌన్, నవంబర్ 09, (మనం న్యూస్): రైతులు తాము పండించిన పత్తిని విక్రయించేందుకు వచ్చే సమయంలోనే పంట పట్టదారు పాస్ పుస్తకంతో ఆధార్, చరవాణి సంఖ్యను లింకేజీ చేసి ఉండాలని పత్తి కొనుగోలు దారుడు గిరిష్ తెలిపారు. గురువారం భారత పత్తి సంస్థ కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియ (సిసిఐ) సూర్యాపేటలోని బాలెంల పత్తి కొనుగోలు మిల్లులో పత్తి విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా కొనుగోలు దారుడు గిరిష్ మాట్లాడుతూ రైతులు పత్తిని చెత్త లేకుండా చూసుకోవాలని, పూర్తిగా ఎండిన పత్తిని తీసుకుని రావాలని, సంబంధిత పట్టపాసుపుస్తకాలు, చరవాణిని వెంట తీసుకురాలని తెలిపారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఉన్న పత్తికి రూ. 7020 ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఎకరాకు 12 క్వింటాల చోప్పున పత్తిని కొనుగోలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ ఇంచార్జ్ కార్యదర్శి ఫసియోద్దిన్, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

- వార్డుల్లో ఉత్తమ్ గెలుపుకై ఇంటింటి ప్రచారం



హుజూర్‌నగర్, నవంబర్ 09, (మనం న్యూస్): పట్టణంలోని పలు వార్డులలో, బూత్‌లలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డినీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎన్నికల హమీలు 6గ్యారెంటీ పథకాలు 100శాతం అమలు చేస్తామన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. 223బూత్‌లో ఎండీ. అజీజ్‌పాషా, ఎస్‌కే. మోయిన్, అజ్జు, చెక్కరాల లక్ష్మణ్, భాషా, నాగమణి, స్వాతి, వీరబాబు, నుర్జహాన్, 218 బూత్‌లో బంటు సైదులు ఆధ్వర్యంలో, లక్కవరం గ్రామంలో చెవగాని సైదుల్‌గౌడ్ ఆధ్వర్యంలో,229బూత్‌లో కోలపూడి యోహాన్, రామకృష్ణ, దుగ్గి సైదులు, కాంతయ్య, వేముల నరేష్, 210బూత్‌లో యడ్ల విజయ్ తదితరులు ప్రచారం నిర్వహించారు.

## బూరుగడ్డ దేవాలయంలో ప్రత్యేక పూజలు



హుజూర్‌నగర్, నవంబర్ 09, (మనంన్యూస్): మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో శుక్రవారం బహుళ ఏకాదశి ఉత్తర నక్షత్రం సహస్ర నామ ఫల పుష్పార్చన పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రసాద నివేధన కార్యక్రమం చేపట్టారు. గరిడేపల్లి మండలం కలమలచెర్వు గ్రామానికి చెందిన యడవెల్లి చంద్రశేఖర్ రెడ్డి-కవిత దంపతుల సహకారంతో జరిగిన ఫల పుష్పార్చన పూజలు, గుండెబోయిన బాలసైదులుపార్వతి దంపతుల చే అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమలో ఆలయ ఈవో ఎంపి. లక్ష్మణ్‌రావు, ఛైర్మన్ గండు సైదులు, అర్చకులు ముడుంబై హరీష్‌కుమార చార్యులు, మనోహర చార్యులు, ధర్మకర్తలు కాసాని గోపాలం, వీరస్వామి, ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, యరగాని కిరణ్, యరగాని రమేష్, ఉపేందర్, గోపాలకష్ణ భక్తులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు అండగా ఉంటాం

- ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి



కూసుమంచి, నవంబర్ 9, (మనం న్యూస్) : దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఎంఎల్ఏ కందాళ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండలం జీళ్ళచెర్వు గ్రామ పరిధి స్టార్ గార్డెన్స్ నందు పాలేరు నియోజకవర్గ దివ్యాంగుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి హాజరైన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ పాలేరు శాసనసభ్యుడిగా మీకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల కోసం ఎంతో చేసిందని ,భవిష్యత్తులో మరింత చేస్తుందని తెలిపారు. దివ్యాంగులు రాష్ట్ర ప్రభుత్వానికి, నాకు అండగా ఉండాలని కోరారు. ఎన్నికల్లో గెలిపించిన తర్వాత రానున్న రోజుల్లో దివ్యాంగులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తానని తెలిపారు. పేద ప్రజలు సంతోషంగా ఉండాలని దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా పింఛన్లు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణా అని అన్నారు. ఈ సమ్మేళనంలో రాష్ట్ర దివ్యాంగుల చైర్మన్ వాసుదేవ రెడ్డి, పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మాతృమూర్తి ఆశీర్వాదం తీసుకున్న రేగా

- నియోజకవర్గం ప్రజలే నా బలం
- బిఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు



కరకగూడెం, నవంబర్ 9, (మనం న్యూస్): టిఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గం అభ్యర్థిగా రేగ కాంతారావు గురువారం కుర్నవల్లి స్వగ్రామంలో తల్లి రేగా నరసమ్మ ఆశీర్వాదాన్ని రేగా కాంతారావు దంపతులు తీసుకున్నారు. అనంతరం గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ, బొడ్రాయికి పూజలు నిర్వహించారు. తర్వాత బట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దమ్మ గుడి సన్నిధిలో వ్యక్తిగత సహాయకులు చందా హరికృష్ణ తెచ్చిన నామినేషన్ పత్రాలపై రేగా సంతకాలు పెట్టారు. అనంతరం కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, యువజన నాయకులతో కలిసి నామినేషన్ కు బయలుదేరారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ పినపాక ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి నామినేషన్ వేస్తున్నానని తెలిపారు. నాకు బలం పినపాక ప్రజలని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ అభివృద్ధి పథంలో అగ్రస్థానంలో నిలుపుతున్నానని అన్నారు. మూడోసారి ఆదివాసి బిడ్డను గెలిపించుకుంటే పినపాక నియోజకవర్గం లో సాగునీరు తాగునీరు శాశ్వత పరిష్కారం చూపిస్తానని ఆయన తెలిపారు. పులుసు బొంత, పాట్టి వాగు ప్రాజెక్టులు త్వరగా తిన పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించడమే తన ధ్యేయమన్నారు. అనంతరం మణుగూరు తాసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను కుటుంబ సభ్యులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో రేగా సతీమణి సుధారాణి, ఎంపీపీ రేగా కాళిక, మండల అధ్యక్షుడు రావుల సోమయ్య, రైతు సమితి అధ్యక్షుడు అక్కిరెడ్డి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు సోషల్ మీడియా సభ్యులు సర్పంచులు ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూములు పరిశీలించిన జిల్లా కలెక్టర్



భద్రాచలం, నవంబర్ 9( మనం న్యూస్): నామినేషన్లు స్వీకరణకు ఒక్క రోజు గడువు మాత్రమే ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు. గురువారం భద్రాచలం రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని, డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగు రూము, అంతరాష్ట్ర చెకోపోస్టును ఆమె తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ నామినేషన్లు స్వీకరణకు 10వ తేదీ చివరి రోజు కావడంతో రద్దీ ఉండే అవకాశం ఉందని, ఎలాంటి ఇబ్బంది లు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అధికసంఖ్యలో నామినేషన్లు దాఖలు చేయడానికి వస్తే క్రమపద్ధతిలో స్వీకరించేందు కు ముందస్తుగా అభ్యర్థులకు టోకెన్లు జారీ చేయాలని ఆర్డీఓకు సూ చించారు. ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్లు నమోదు రిజిష్టరును పరిశీలించారు. స్ట్రాంగు రూముకు వేసిన తాళంను, సీలును పరిశీ లించారు. ఈ స్ట్రాంగు రూము పరిశీలించిన ఆమె డిస్ట్రిబ్యూషన్లో ఎ లాంటి ఇబ్బందులు రాకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని చెప్పారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద పటిష్ట నిఘా కొనసాగించాలని చెప్పారు. అనంతరం జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన అంతరాష్ట్ర చెకోపో స్టును తనిఖీ చేశారు. జిల్లాలోకి వస్తున్న ప్రతి వాహనాన్ని నిశిత పరి శీలన చేయాలని చెప్పారు. పట్టుకున్న నగదు, మద్యం తదితర వివరాలను రిజిష్టర్లులో నమోదులు చేయాలని చెప్పారు. 24 గంటలు ప రిష్ట పర్యవేక్షణ, నిఘా కొనసాగించాలని చెప్పారు. నామినేషన్లు ప్రక్రి య 10వ తేదీతో ముగుస్తున్నదని, ఇతర రాష్ట్రాలు నుండి నగదు, మ ద్యం, బహుమతులు, ఆభరణాలు వంటివి మన జిల్లాకు రాకుండా పటిష్ట తనిఖీలు చేపట్టాలని చెప్పారు. పట్టుకున్న నగదు, మద్య తది తర వివరాలను ఎప్పటికపుడు ఎన్నికల పోర్టల్లో నమోదులు చేయాల ని చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై పటిష్ట నిఘా ఉండాల ని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భద్రయ్య, తహసిల్దార్ శ్రీనివాసరావు, డిటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేను బెదిరించానని నిరూపిస్తే..

- రాజకీయాల నుండి వైదొలుగుతా
- ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు
- గాంధీచౌక్‌లో రోడ్ షో



ఖమ్మం, నవంబర్ 9, (మనం బ్యూరో): నేను ఫలానా వారిని బెదిరించానని నిరూపిస్తే మహాత్మా గాంధీ సాక్షిగా రాజకీయాల నుంచి వైదొలుగుతానని మాజీ మంత్రి, కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు సంచనల ప్రకటన చేశారు. ఖమ్మం నగరంలోని 36 వ డివిజన్ గాంధీ చౌక్ ప్రాంతంలో గురువారం తుమ్మల రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ నడయాడిన ప్రాంతం ఇది, స్వాతంత్ర పోరాటంలో భాగంగా ఈ ప్రాంతంలో అహింసా పోరాటం గురించి గాంధీ చైతన్యం చేశారు. గాంధీ నడయాడిన ప్రాంతంలో అప్రజాస్వామికంగా బెదిరించి షాప్‌లు బంద్ చేయించారని, వ్యాపారాలు బంద్ చేయాలని బెదిరించారని ఆరోపించారు. దుకాణాలు మూపిస్తే బాక్స్‌లు మూసుకోవని, మీ బటన్ లు ఆగవు... చేతి గుర్తుపై మీరు అనుకున్న దానికంటే ఎక్కువగా నొక్కుతారని అన్నారు. నలబై ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంత అరాచక అవినీతి పాలన చూడలేదన్నారు. అక్రమంగా సంపాదించిన మట్టి డబ్బులు....ఇసుక డబ్బులు, ఆఖరికి బ్రాందీ షాప్‌ల దగ్గర వసూళ్లు చేసిన సంస్కృతి ఈ దరిద్రపు నాయకులకు ఉందన్నారు. నేను ఏనాడూ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో, వ్యాపారాల్లో వేలు పెట్టలేదన్నారు. తలుపులు మూసుకొని ఎన్నాళ్ళు బతుకుతారని, భయపెట్టి గెలవాలని చూస్తున్న నేతలను తరమి కొట్టాలని పిలుపునిచ్చారు.

### సిపిఐ నేతలను కలిసిన తుమ్మల

గురువారం ఉదయం మాజీ మంత్రి వర్యులు, ఖమ్మం అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు సీపీఐ పార్టీ జిల్లా కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ ముఖ్య నాయకుల తుమ్మల నాగేశ్వరరావుకు సాదర స్వాగతం పలికారు. ఆ తరువాత వారితో సమావేశమై వారి మద్దతు కోరారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో,రాష్ట్రంలో నెలకొని ఉన్న అరాచక పరిస్థితుల



నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ,సీపీఐ పార్టీ కలిసి పని చేయడం చారిత్రక అవసరమన్నారు. మరో ఇరువై రోజులు సమయం వుందని ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఏటువంటి అరమరికలు లేకుండా కలిసి పనిచేసి వుమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది సీట్లు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పోటీ ప్రసాద్ మాట్లాడుతూ పొత్తు ప్రకారం తాము పని చేస్తామన్నారు. ఈ సమావేశంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావేద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి, మానుకొండ రాధా కిషోర్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, మహ్మద్ మౌలానా, జమ్ముల జితేందర్ రెడ్డి, యర్రా బాబు, యస్. కె.జానిమియా, సిద్ధినేని కర్ణకుమార్, కొండపర్తి గోవిందరావు తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్బంధాలతో ఎన్నికల్లో గెలవలేరు

- ఓటమి భయంతోనే కాంగ్రెస్ నేతలపై ఐటి దాడులు
- పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి
- భారీ ర్యాలీతో వెళ్లి నామినేషన్ దాఖలు
- నామినేషన్ కు హాజరైన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు..



ఖమ్మం, నవంబర్ 9, (మనం బ్యూరో): నిర్బంధాలు, ఐటి దాడులతో కాంగ్రెస్ గెలుపును ఆపలేరని, తద్వారా విజయం సాధించలేరని మాజీ ఎంపీ, పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తన క్యాంపు కార్యాలయం నుండి భారీ ర్యాలీగా వెళ్లి ఖమ్మం రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. గురువారం తెల్లవారుజామున 3 గంటల నుండి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సంబంధించిన నివాసాలపై ఈడీ, ఐటి దాడులు ప్రారంభమయ్యాయి. ఉదయం 10.30 గంటలకు నామినేషన్ ప్రక్రియ ఉంటుందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముందే ప్రకటించిన విషయం తెలిసిందే. అకస్మాత్తుగా గురువారం ఉదయం 3 గంటల సమయంలో ఐటి అధికారులు సోదాలు నిర్వహించేందుకు రావడంతో కాంగ్రెస్ శ్రేణులు పొంగులేటి అభిమానులు తీవ్ర అయోమయానికి గురయ్యారు. ఉదయం ఏడు గంటలకు పార్టీ శ్రేణులు ఐటీ దాడులను నిరసిస్తూ శ్రీనివాస్ రెడ్డి నివాసం వద్ద ఆందోళనకు దిగారు. దీంతో ఆ ప్రాంతం జన సంద్రోహంతో ఆందోళన భరితంగా మారింది. ఎట్టకేలకు 10.40 గంటలకు ఐటి అధికారులు శ్రీనివాస్ రెడ్డిని నామినేషన్ దాఖలు చేసేందుకు వెళ్లవలసిందిగా అనుమతించడంతో కాంగ్రెస్ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నాయి. అనంతరం శ్రీనివాస్ రెడ్డి తన అభిమానులతో కలిసి రోటరీ నగర్, ఇందిరానగర్, ఇల్లందు క్రాస్ రోడ్, జడ్పీ సెంటర్ మయూరిసెంటర్, ఫ్లైఓవర్ బ్రిడ్జి కాలవోడ్డు మీదుగా రూరల్ ఎమ్మార్వో కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ తుమ్మల నాగేశ్వరావు తో కలిసి పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ ఐ టి అధికారులు తనపై దాడి చేస్తాయని ముందే చెప్పిన విషయాలు గుర్తు చేశారు. బీఆరెఎస్ ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుందని అందుకే బీజేపీతో కలిసి కాంగ్రెస్ శ్రేణులపై దాడులు నిర్వహిస్తుందని విమర్శించారు. సోదాలకు తాము భయపడేది లేదని తాము ఎలాంటి తప్పు చేయనప్పుడు భయపడాల్సిన అవసరం ఏమాత్రమూ లేదని ఈ సందర్భంగా పొంగులేటి ధీమా వ్యక్తం చేశారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తదనంతరం ఆరు గ్యారెంటీలు అమలు చేసి ప్రజలందరికీ మరింత చేరువ అవుతుందని పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ కొనసాగిస్తున్న అసమర్థ పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పాలనకు బీజం వేయాలని తద్వారా ఇందిరమ్మ పాలనను సాధించుకోవాలని పొంగులేటి కోరారు. పొంగులేటి వెంట టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి

- కరెంట్ కష్టాలు లేని రాష్ట్రంగా తెలంగాణ
- వైరాలో మదన్‌లాల్‌ను గెలిపించాలి : ఎంపీ నామ



వైరా, నవంబర్ 9, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతోందని, కరెంటు కష్టాలు లేవని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు అన్నారు. గురువారం వైరాలోని రింగ్ రోడ్డు వద్ద జరిగిన సభలో బిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మాదన్ లాల్, ఎమ్మెల్యే రాములు నాయక్ తో కలిసి ఎంపి నామ నాగేశ్వరరావు మాట్లాడారు. మదన్ లాల్ రాములు నాయక్ ఇద్దరు జొడెడ్లు, వైరా ఇంతకు ముందు ఎలా ఉండేది, ఇప్పుడు ఎలా వుంది. తెలంగాణ ఏర్పడకు ముందు కరెంట్ కష్టాలు చెప్పలేనివి, తెలంగాణ వచ్చిన తర్వాత నిరంతరం విద్యుత్ సరఫరా జరుగుతోందని అన్నారు. మదన్ లాల్ ను గెలిపించుకుంటే అభివృద్ధి కీ ఎలాంటి ఢోకా ఉందన్నారు. ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి అవుతారని, మదన్ లాల్ ను గెలిపిస్తె అభివృద్ధి జరుగుతుందన్నారు. కొంతమంది స్వార్ధపరులు మాట్లాడుతున్న మాటలు వారి వివేకానికి వదిలేస్తున్నానని, జంపు జిలానీల గురించి అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వైరాలో నామినేషన్ వేసిన బాణోత్ మదన్ లాల్

వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ గురువారం వైరాలో నామినేషన్ దాఖలు చేశారు .ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాములు నాయక్ తో కలిసి భారీగా జన సమూహాంతో ర్యాలీతో బయలుదేరిన మదన్ లాల్ కు ప్రజలు స్వాగతం పలికారు. వైరా తాసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి సత్యప్రసాద్ ఐఏఎస్ కు మూడు చెట్ల నామినేషన్ మదన్ లాల్ దాఖలు చేశారు .ఈ నామినేషన్ కార్యక్రమం వైరా లో కోలాహాలంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మదన్ లాల్ సమక్షంలో 20 కుటుంబాలు బీఆర్‌యస్‌లో చేరిక

వైరా బిఆర్ఎస్ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ సమక్షంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ వారికి కండవు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మదన్ లాల్ మాట్లాడుతూ డాక్టర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నివేళ అండగా ఉంటానని ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిలో మీరందరూ భాగస్వామ్యం కావడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి సభకు భారీగా వెళ్లిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



పెద్దవంగర , నవంబర్ 9, (మనం న్యూస్): పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి గురువారం పాలకుర్తిలో నామినేషన్ వేసి అనంతరం నిర్వహించిన బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుండి గ్రామ అధ్యక్షుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలివెళ్లారు. మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇందిరమ్మ కుటుంబ నేపథ్యం కాంగ్రెస్ పార్టీకి, ప్రజల సేవకే అంకితం చేసారని, ఈసారి భారీ మెజారిటీతో కాంగ్రెస్ ను గెలిపించి వారి ఋణం తీర్చుకోవాలని అన్నారు. ఆనాడు ఉద్యమ సమయంలో.. రాష్ట్రాన్ని వేరు చేస్తే తెలంగాణ ఆగమైతదని సోనియమ్మ ముందే ఊహించి అన్నది. అయినా సరే ఆమె ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. తెలంగాణ బ్రతుకులు మారలే, ఆగమయ్యే పరిస్థితి వచ్చిందని అన్నారు. తెలంగాణను కాపాడుకోవాలంటే అధికారం కాంగ్రెస్ కే అందివ్వాలని అన్నారు. అనంతరం జై కాంగ్రెస్.. జై.. జై.. కాంగ్రెస్ అంటూ నినాదాలతో మండల కేంద్రం హోరేత్తింది. పాలకుర్తికి తరలిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఒక జడ్పీ చైర్మన్‌గా ఎంతో అభివృద్ధి చేశా

- శాసనసభ్యునిగా ఒక అవకాశం ఇవ్వండి
- మధిర ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించండి
- మీడియా సమావేశంలో మధిర బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు



మధిర, నవంబర్ 9, (మనం న్యూస్): సామాన్య కుటుంబం నుండి వచ్చిన తాను ఈ ప్రాంత ప్రజల కష్టసుఖాలు సమస్యలు తెలిసిన వానిగా మరోసారి మీ ముందుకు వచ్చానని, తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే మీలోనే ఉంటూ మీకోసం పనిచేస్తానని, ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధిలో భాగస్వామినౌతానని మధిర బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో లింగాల కమల్ రాజ్ మాట్లాడారు. మధిర నియోజకవర్గంలో ఈ సారి జరగబోయే ఎన్నికల్లో ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తిగా తన పట్ల ప్రజలు మద్దతుగా నిలవనున్నారని అన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి మధిరకు చేసింది శూన్యమని, కనీసం ప్రజలకు అందుబాటులో కూడా లేరని అన్నారు. భట్టి విక్రమార్క మాయమాటలు మధిర నియోజకవర్గ ప్రజలు నమ్మరని ఆయన తెలిపారు. మధిర నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందో లేదో భట్టి విక్రమార్క చెప్పాలన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రతిపక్షాలకు అవకాశాలు ఇవ్వకుండా అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. వాటిని బట్టి విక్రమార్క తానే పోరాడి సాధించినట్లు చెప్పుకోవటం అవివేకం అన్నారు. నాలుగేళ్లుగా ప్రజల కోసం ఈ ప్రాంత అభివృద్ధి కోసం జిల్లా పరిషత్ చైర్మన్ గా పని చేశానని, తన పనిని విశ్వసనీయతను గుర్తించి మధిర శాసనసభ్యునిగా పోటీ చేసేందుకు తనకు మరో అవకాశాన్ని కల్పించారని లింగాల పేర్కొన్నారు. సామాన్యుడైన తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని ప్రజలు ఎంతో ఆకాంక్షతో ఉన్నారన్నారు. మూడుసార్లు అవకాశం ఇచ్చిన వ్యక్తి ఎన్నికల అప్పుడు తప్ప మిగిలిన కాలంలో కనిపించలేదని, నాలుగేళ్లుగా మీ మధ్యనే ఉంటూ మీకోసం పనిచేస్తున్న తనకు ఒకసారి అవకాశం కల్పించాలని, ఈ విషయమై ప్రజలు ఆలోచన చేయాలని ఆయన కోరారు. ఈసారి జరగబోయే ఎన్నికల్లో మధిర గడ్డపై గులాబీ జెండా ఎగుర వేద్దామన్న ఆకాంక్ష లక్ష్యం పార్టీ శ్రేణుల్లోనూ ప్రజల్లోనూ కనిపిస్తోందన్నారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరావు మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్య నుండే లింగాల కమల్ రాజుని గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో డి సీసీబీ ఉపాధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వరావు, ఆత్మ కమిటీ చైర్మన్ గుర్రం రామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వర రావు, మండల, పట్టణ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు కనుమూరి వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

## వనమాను మర్యాదపూర్వకంగా కలిసిన కౌన్సిలర్లు

- వనమా గెలుపుకు అంకితభావంతో పని చేస్తామని హామీ

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 9, (మనం ప్రతినిధి) : రాష్ట్ర మంత్రి కేటీఆర్ సమక్షంలో బి ఆర్ ఎస్ లో చేరిన సిపిఐ కౌన్సిలర్లు, నాయకులు గురువారం కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు,నాయకులు మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలతో పాటు నియోజకవర్గంలో వనమా వెంకటేశ్వరరావు అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌లో చేరామని అన్నారు. నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ జెండాను ఎగరవేయడంతో పాటు వనమా వెంకటేశ్వరరావు గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. అంకితభావంతో వనమా గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. వనమాను కలిసిన వారిలో కౌన్సిలర్లు వై.శ్రీనివాసరెడ్డి,పి. సత్యనారాయణ, బోయిన విజయ్ కుమార్, మాచర్ల శ్రీనివాస్,పిడుగు శ్రీనివాసులు ఉన్నారు.

# నిప్పులు చెరిగిన బౌల్ట్.. కుప్పకూలిన శ్రీలంక!




వన్డే ప్రపంచకప్ 2023లో భాగంగా న్యూజిలాండ్తో జరుగుతున్న మ్యాచ్లో శ్రీలంక బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. కివీస్ బౌల ర్లు ట్రెంట్ బౌల్ట్(3/37), లాకీ ఫెర్గూసన్(2/35), మిచెల్ సాంట్న ర్(2/22), రచిన్ రవీంద్ర(2/21) నిప్పులు చెరగడంతో లంక బ్యాట ర్లు వరుసగా పెవిలియన్కు క్యూ కట్టారు. దాంతో ఆ జట్టు 46.4 ఓవర్లలో 171 పరుగులకు కుప్పకూలింది. శ్రీలంక బ్యాటర్లలో కుశాల్ పెరీరా(28 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సులతో 51) హాఫ్ సెంచరీతో రాణించగా.. చివర్లో మహీశ్ తీక్షణ(38 నాటౌట్), దిల్షన్ మధు షంక(19 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. కివీస్ బౌలర్లలో టీమ్ సౌథీకి ఓ వికెట్ దక్కింది. ఈ మ్యాచ్లో టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన శ్రీలంకకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. సౌథీ వేసిన రెండో ఓవర్లో పాతుమ్ నిస్సంక(2) కీపర్ క్యాచ్గా పెవిలియన్ చేరాడు. ఇక ట్రెంట్ బౌల్ట్ ఒకే ఓవర్లో కుశామ్ మెండీస్(6), సదీర సమర విక్రమా(1)లను ఔట్ చేశాడు. ఆ కొద్ది సేపటికీ చరిత్ అసలంక(8)ను బౌల్ట్ వికెట్ల ముందు బోల్తా కొట్టించగా.. హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న కుశాల్ పెరీరా(51)ను ఫెర్గూసన్ పెవిలియన్ చేర్చాడు. దాంతో శ్రీలంక 70 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. పవర్ ప్లే అనంతరం మిచెల్ సాంట్నర్ సత్తా చాటడంతో ఏంజెలో మాథ్యూస్(16), ధనుంజయ డిసిల్వా(19) ఔటయ్యారు. గత మ్యాచ్లో టైమ్ ఔట్ అయ్యానని రచ్చ చేసిన మాథ్యూస్.. ఈ మ్యాచ్లో దారుణంగా విఫలమయ్యాడు. చమిక కరుణరత్నే(6)ను ఫెర్గూసన్ దుష్మంత చమీరా(1)ను రచిన్ రవీంద్ర ఔట్ చేయగా.. దిల్షాన్ మధుషంక సాయంతో మహీష్ తీక్షణ ఒంటరి పోరాటం చేశాడు. చివరి వికెట్కు 43 పరుగులు జోడించాడు. మధుషంకను రచిన్ ఔట్ చేయడంతో శ్రీలంక ఇన్నింగ్స్ ముగిసింది.

# క్రికెట్ చరిత్రలోనే అత్యంత చెత్త రివ్యూ..

- సిగ్గుతో తలదించుకున్న కేన్ మామ!(వీడియో)



వన్డే ప్రపంచకప్లో భాగంగా జరుగుతున్న న్యూజిలాండ్ వర్సెస్ శ్రీలంక మ్యాచ్లో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. క్రికెట్ చరిత్ర లోనే అత్యంత చెత్త రివ్యూను న్యూజిలాండ్ టీమ్ కోరింది. శ్రీలంక ఇన్నింగ్స్ 24వ ఓవర్లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఫెర్గూసన్ వేసిన ఈ ఓవర్ మూడో బంతికి చమిక కరుణరత్నే(6) కీపర్ క్యాచ్గా పెవిలియన్ చేరాడు. అనంతరం దుష్మంత్ చమీరా క్రీజులోకి రాగా.. ఫెర్గూసన్ ఫుల్టాస్ వేసాడు. ఈ బంతిని అంచనా వేయడంలో చమీరా విఫలమవడంతో ఇన్సైడ్ ఎడ్జ్ తీసుకొని ప్యాడ్కు తాకింది. దాంతో న్యూజిలాండ్ ఆటగాళ్లు అప్పీల్ చేశారు. అంపైర్ నాటౌటివ్వగా.. ఫస్ట్ స్లిప్లో ఉన్న డారిల్ మిచెల్ రివ్యూ తీసుకోవాలని పట్టుబట్టాడు. దాంతో కేన్ విలియమ్సన్ రివ్యూ కోరగా.. రీప్లేలో బంతి బ్యాట్కు తాకడం స్పష్టంగా కనిపించింది. ఇది చూసి కివీస్ ప్లేయర్లు నవ్వుకున్నారు. కేన్ విలియమ్సన్ అయితే సిగ్గుతో తలదించు కున్నాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్గా మారింది. ఐసీసీ ఏకంగా రివ్యూ ఆఫ్ ది టోర్నీ అనే క్యాప్షన్తో ఈ వీడియో షేర్ చేసింది. ఈ వికెట్ను ఎలా సవాల్ చేయాలనిపించింది కేన్ మామ అంటూ ఫ్యాన్స్ సెటైర్లు పేల్చుతున్నారు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక 46.4 ఓవర్లలో 171 పరుగులకు కుప్పకూలింది. శ్రీలంక బ్యాటర్లలో కుశాల్ పెరీరా(28 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సులతో 51) హాఫ్ సెంచరీతో రాణించగా.. చివర్లో మహీశ్ తీక్షణ(38 నాటౌ ట్), దిల్షన్ మధుషంక(19 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. కివీస్ బౌలర్లలో ట్రెంట్ బౌల్ట్(3/37), లాకీ ఫెర్గూసన్(2/35), మిచెల్ సాంట్నర్(2/22), రచిన్ రవీంద్ర(2/21) నిప్పులు చెరిగారు. స్వల్ప లక్ష్యఛేధనకు దిగిన న్యూజిలాండ్ విజయం దిశగా దూసు కెళ్తోంది. 14 ఓవర్లు ముగిసే సరికి 2 వికెట్లకు 92 పరుగులు చేసింది. ఓపెనర్లు డెవాన్ కాన్వే(45), రచిన్ రవీంద్ర(42) ఔటవ్వగా.. కేన్ విలియమ్సన్(1), డారిల్ మిచెల్(0) క్రీజులో ఉన్నారు.

# నాకౌట్స్లో టీమిండియాను ఓడించాలంటే అదొక్కటే మార్గం

ప్రస్తుతం వరల్ కప్లో అజేయంగా దూసుకుపోతున్న జట్టు టీమిండియా. ఇప్పటి వరకు ఆడిన 8 మ్యాచుల్లో భారత్ జయకేతనం ఎగరేసింది. వీటిలో కూడా ఒకటి, రెండు మినహా అన్ని మ్యాచుల్లో పూర్తి ఆధిపత్యం కూడా చెలాయించింది. ఇదంతా చూసిన అభిమానులు, నిపుణులు.. ఇదే జోరు కొనసాగిస్తే టీమిండియాను అడ్డుకోవడం అసాధ్యమని అంటున్నారు. ఇప్పటికే 8 విజయాలతో 16 పాయింట్లు సాధించిన భారత జట్టు.. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. తమ చివరి లీగ్ మ్యాచులో నెదర్లాండ్స్ను ఎదుర్కొనేందుకు రెడీ అవుతోంది. ఈ మ్యాచులో కూడా టీమిండియా విజయం సాధించడం దాదాపు ఖాయమేనని అందరూ అనుకుంటున్నారు. అంటే లీగ్ దశలో మొత్తం 9 విజయాలతో భారత జట్టు సెమీస్లో అడుగు పెడుతుందన్నమాట. ఈ క్రమంలో ఆసీస్ మాజీ వికెట్ కీపర్ ఆడమ్ గిల్క్రిస్ట్ కీలకమైన సలహా ఇచ్చాడు. భారత్ ఇప్పటి వరకు అద్భుతమైన ఆటతీరు కనబరిచిందని, అలాంటి జట్టును ఓడించడం కష్టమేనని గిల్క్రిస్ట్ అన్నాడు. అయినా సరే ఆసీస్ వంటి జట్ల వద్ద ఒక్క ఆప్షన్ ఉందని చెప్పాడు. నాకౌట్స్లో భారత్పై టాస్ గెలిస్తే ముందుగా బ్యాటింగ్ చేయాలని సూచించాడు. దీనికి అతను చెప్పిన కారణం భారత బౌలింగ్ ఎటాక్. బుమ్రా, సిరాజ్, షమీ ఎంత డేంజరస్ బౌలర్లో చెప్పిన అతను.. ముఖ్యంగా సెకండ్ ఇన్నింగ్స్లో లైట్ల కింద వాళ్లు చెలరేగుతున్నారని అన్నాడు. అందుకని వాళ్లను అడ్డుకోవడానికి ముందు వాళ్లకే బౌలింగ్ ఇవ్వాలని చెప్పాడు. 'ఇప్పటి వరకు టీమిండియా ఆడిన తీరు చూసిన తర్వాత.. టాస్ గెలిస్తే ఎవరైనా సరే ముందుగా బ్యాటింగ్ తీసుకోవాలని చెప్తా' అని గిల్క్రిస్ట్ తెలిపాడు. 'నేను చెప్పేది టీమిండియా ఛేజింగ్లో బలహీనంగా ఉందని కాదు.



ప్రపంచంలోనే బెస్ట్ రన్ ఛేజర్ విరాట్ కోహ్లీ ఆ టీంలో ఉన్నాడు. ఇక ఛేజింగ్లో ఆ టీం వీక్గా ఎలా ఉంటుంది? కానీ సెకండ్ ఇన్నింగ్సులో, ఫ్లడ్ లైట్ల వెలుగులో భారత బౌలింగ్ ఎటాక్ ప్రదర్శన చూశారా? సిరాజ్, షమీ, బుమ్రా ముగ్గురూ నిప్పులు చెరుగుతున్నారు. వాళ్లను కనీసం ఆడలేక పోతున్నారు' అని చెప్పాడు. 'అలాంటి వాళ్లను ఏమాత్రం ఎదుర్కోవాలన్నా కూడా మధ్యాహ్నం ఎండలో ఎదుర్కోవడమే బెస్ట్ అని నా అభిప్రాయం' అని వివరించాడు. అలాగే భారత్ ఎక్కువగా స్పిన్నర్లపై ఆధార పడేదని, కానీ విదేశాల్లో రాణించడానికి పేసర్లు అవసరమని వాళ్లు గుర్తించారన్నాడు. డెన్నిస్ లిల్లీ ఉన్న ఎంఆర్ఎఫ్ పేస్ అకాడమీ, ఇప్పుడు గ్లెన్ మెక్గ్రాత్ ఈ విషయంలో భారత్కు బాగా ఉపయోగపడ్డారని చెప్పాడు.

# బిగ్‌బాస్ హౌస్‌లో సందడి చేయనున్న చందమామ..?




# 'బజార్' కోసం హద్దులు దాటేసిన సమంత



ముందు నాగచైతన్యతో విడాకులు తరువాత మాయోసైటిస్ అనే జబ్బుతో బాధ పడుతూ వార్తల్లోకి ఎక్కిన సమంత ఇప్పుడు సోషల్ మీడియాలో మాత్రం రచ్చ చేస్తోంది. ఏడాది పాటు సినిమాలకి బ్రేక్ తీసుకుంటున్నట్టు మీడియాకి లీకులిచ్చి హాట్ టాపిక్ అయిన ఈ భామ ఇప్పుడు తన సోషల్ మీడియా ఖాతాల ద్వారా షేర్ చేసిన ఫోటోలు కొత్త చర్చకు దారి తీస్తున్నాయి. తన టిబెట్ విహారయాత్రను ప్రారంభించే ముందు, సమంతా ఫ్యాషన్ మ్యాగజైన్ అయిన 'బజార్' కోసం ఒక హాటెస్ట్ ఫోటోషూట్ పూర్తి చేసింది. ఆమె ఈ మ్యాగజైన్ కోసం నలుపు రంగు వి-ప్లంజ్ మోనోకినిలో దర్శనం ఇచ్చింది. ఇక ఈ మోనోకినిలో ఆమె తన టోన్డ్ బాడీ మొత్తాన్ని చూపించీ చూపించకుండా టీజ్ చేస్తూ రెచ్చిపోయింది. ఇక ఈ మ్యాగజైన్ కోసం ఆమె ఒక ఎక్స్ క్లూజివ్ ఇంటర్వ్యూ కూడా ఇచ్చింది. ఈ షూట్ నుండి బాక్ మోనోకిని ఫోటోను సమంత గురువారం ఇన్స్టాగ్రామ్లో అప్లోడ్ చేసింది. అదనంగా, ఆమె మ్యాగజైన్ కోసం నిర్వహించిన ఇంటర్వ్యూలో కొంత భాగాన్ని పంచుకుంది. తన వ్యక్తిగత నష్టాలను మీడియాలో, సోషల్ మీడియాలో బాగా ప్రచారం చేయడం వల్ల తాను డిప్రెషన్కు గురికావడం లేదని పేర్కొంది. 'ఈ దేశంలో లవబుల్ స్టార్గా ఉండటం ఒక అద్భుతమైన బహుమతి అని గుర్తించడం చాలా ముఖ్యం అని ఆమె అన్నారు. దానికి బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని, నిజాయితీగా -వాస్తవికంగా ఉండాలని ఆమె అన్నారు. ఎవరైనా ఎన్ని సూపర్ హిట్లు, బ్లాక్బస్టర్లను కలిగి ఉన్నా, ఎన్ని అవార్డులు గెలుచుకున్నా, పరిపూర్ణమైన శరీరం లేదా అత్యంత అందమైన దుస్తుల గురించి కాదు బాధ, కష్టాలు, లో మూమెంట్స్లో ఎలా హ్యాండిల్ చేస్తాం అనే దానిపై ఆధారపడి ఉంటుందని ఆమె చెప్పుకొచ్చింది. నాలో మూమెంట్స్లు చాలా పబ్లిక్గా ఉన్నాయని నేను పట్టించుకోను, నిజానికి వాటి ద్వారా నాకు చాలా బలం వచ్చిందని ఆమె చెప్పుకొచ్చింది.

మనం సినిమా manamcinema

# ప్రభాస్‌తో సిమ్రత్ కౌర్ స్పెషల్ సాంగ్ !



గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ అభిమానులు ఎక్జయిటింగ్గా ఎదురు చూస్తున్న ప్రాజెక్ట్ సలార్. యాక్షన్ థ్రిల్లర్ జోనర్లో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్నాడు. సలార్ రెండు పార్టులుగా వస్తుండగా.. సలార్ పార్ట్-1 కీస్ఫైర్ డిసెంబర్ 22న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్గా విడుదల కానుంది. ఇదిలా ఉంటే ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో యంగ్ పంజాబీ బ్యూటీ సిమ్రత్ కౌర్ స్పెషల్ సాంగ్లో మెరువబోతుందన్న అప్డేట్ ఇప్పుడు మూవీ లవర్సును ఖుషీ చేస్తోంది. బంగార్రాజులో కామియో రోల్లో మెరిసిన సిమ్రత్ కౌర్.. డర్టీ హరిలో కూడా నటించింది. ఈ ఏడాది గదర్ 2లో మెరిసిన ఈ ముద్దుగుమ్మ ప్రభాస్తో స్పెషల్సాంగ్ చేస్తుందన్న వార్త ఇప్పుడు నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్గా మారింది. అఫీషియల్ అప్డేట్ రావాల్సి ఉండగా.. తాజా వార్తతో అప్పుడే సిల్వర్ స్క్రీన్పై ప్రభాస్, సిమ్రత్ కౌర్ కాంబోను ఊహించేసుకుంటూ తెగ ఎక్జయిటింగుకు లోనవుతున్నారు ఫ్యాన్స్.

బిగ్‌బాస్ తెలుగు సీజన్ 7 వీకెండ్ ఎపిసోడ్కు కాజల్ అగర్వాల్ గెస్ట్గా రానున్నట్లు సమాచారం. తన లేటెస్ట్ మూవీ సత్యభామ టీజర్ను బిగ్‌బాస్ హౌస్ లోనే కాజల్ అగర్వాల్ రిలీజ్ చేయబోతున్నట్లు తెలుస్తుంది. కింగ్ నాగార్జునతో కలిసి కాజల్ సందడి చేయడమే కాకుండా హౌస్‌లోని కంటెస్టెంట్స్తో కాజల్ కొన్ని గేమ్స్ ఆడించే అవకాశం ఉన్నట్లు కూడా వార్తలు వినిపిస్తోన్నాయి. కాజల్ ఎపిసోడ్ అభిమానులను అలరించేలా స్పెషల్గా డిజైన్ బిగ్‌బాస్ యాజమాన్యం సిద్ధం చేసినట్లు సమాచారం. శుక్రవారమే టీజర్ను రిలీజ్ చేసినా కాజల్ ఎపిసోడ్ మాత్రం శనివారం టెలికాస్ట్ కానున్నట్లు తెలుస్తుంది. కాజల్ అగర్వాల్తో పాటు సినిమా ప్రజెంటర్ శశికిరణ్ తిక్కా మరియు డైరెక్టర్ సందీప్ కూడా ఈ షోకు హాజరు కానున్నట్లు సమాచారం. తెలుగులో కాజల్ అగర్వాల్ స్టార్ హీరోల సరసన నటించి ఎన్నో సూపర్ హిట్స్ అందుకుంది.. కాజల్ తన గత సినిమాలకు భిన్నంగా ఫస్ట్టైమ్ లేడీ ఓరియెంటెడ్ జోనర్లో సత్యభామ మూవీ చేస్తోంది. ఇటీవలే ఈ భామ భగవంత్ కేసరిలో బాలయ్య సరసన హీరోయిన్గా నటించి బ్లాక్బస్టర్ హిట్ను అందుకున్నది. ఈ సినిమాతోనే కాజల్ మొదటిసారి బాలకృష్ణతో కలిసి నటించింది అయితే సినిమాలో కాజల్ అగర్వాల్ పాత్రకు అంతగా ప్రాధాన్యత లేకపోవడంతో సక్సెస్ క్రెడిట్ మాత్రం కాజల్ ఖాతాలో చేరలేదు.. సత్యభామ సినిమాతో ఆ లోటు తీరుతుందని కాజల్ భావిస్తోంది.. క్రైమ్ థ్రిల్లర్ జోనర్లో తెరకెక్కుతోన్న తెరకెక్కుతోన్న ఈ సినిమాలో ప్రకాష్‌రాజ్, నవీన్ చంద్ర ముఖ్య పాత్రలు పోషిస్తోన్నారు. మరోవైపు కాజల్ ఈ ఏడాది తమిళంలో ఘోస్టీతో పాటు కరుంగాపీయమ్ వంటి సినిమాలు చేసింది. ఈ రెండు సినిమాలు అంతగా ఆకట్టుకోలేదు. కాజల్ సత్య భామ సినిమా లో యాక్షన్ మోడ్ లో కనిపించింది. ఈ సినిమా కచ్చితంగా అద్భుత విజయం సాధిస్తుందని కాజల్ ఎంతో నమ్మకంగా వుంది..

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.